**నగరనిజం**
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు విలేకరులు కావలెను ఆసక్తి ఉన్నవారు ఈ క్రింది నెంబర్ ఫోన్‌కి చేయగలరు : ☎8247467562
Email Id : nagaranijam@gmail.com
Website : www.nagaranijam.com

# నగరనిజం

www.nagaranijam.com | అక్షరనిజం నగరనిజం | తెలుగు దిన పత్రిక

NN NEWS నగరనిజం

| సంపుటి : 12 | సంచిక : 349 | రంగారెడ్డి | ఎడిటర్ : ఏలె. పురుషోత్తం | 8 శనివారం,మార్చి,2025 | పేజీలు : 4+ | ₹3 |
|---|---|---|---|---|---|---|

Published From Rangareddy,Circulated by Hyderabad, Nalgonda, Khammam, Karimnagar, Warangal, Mahaboobnagar, Medak, Nizamabad, Adilabad

## ఘనంగా మెగాసిటీ ఉన్నత పాఠశాలలో సృష్టి కల్చర్ ఫెస్ట్




హయత్‌నగర్, మార్చి ,7,(నగరనిజం) : మెగాసిటీ ఉన్నత పాఠశాలలో సృష్టి కల్చర్ ఫెస్ట్ ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలో నర్సరీ నుండి పదవ తరగతి వరకు విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంఈఓ శ్రీనివాసు, గిన్నిస్ బుక్ రికార్డర్ వేణుగోపాల్ రెడ్డి, రైల్వే ఎంప్లాయ్ స్కూల్ పివి రావు, స్కూల్ డైరెక్టర్ సుబ్బారెడ్డి హాజరయ్యారు. విద్యార్థులు తమ ప్రతిభను ప్రదర్శిస్తూ నైల్ ఆర్ట్, మెహందీ, ఫుడ్ స్టాళ్లు, స్కేర్ హౌస్, ఫన్ గేమ్స్, పజిల్ ట్రిక్ గేమ్స్, థీమ్ బేస్డ్ క్లాస్ రూమ్స్, టాటూ డిజైన్స్, వర్కింగ్ మోడల్స్, వర్చువల్ రియాలిటీ, ఫోటో బూత్ వంటి విభిన్న కార్యక్రమాలను నిర్వహించారు. ముఖ్య అతిథులు విద్యార్థులతో మాట్లాడుతూ చిన్నప్పటి నుండే ప్రతిభను మెరుగుపరచుకోవాలని, భవిష్యత్తులో ఎదుర్కొనాల్సిన సవాళ్లను అవగాహన చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ డైరెక్టర్ స్వాతి, ప్రిన్సిపాల్ సంకోజు వాసు, వైస్ ప్రిన్సిపాల్ ఎన్. స్వాతి, హై స్కూల్ ఇన్‌ఛార్జి వెంకటనారాయణ,బైకని నర్సింహ్మ, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొని వేడుకను విజయవంతం చేశారు.




## -ప్రతి విద్యార్థి ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలి-
## డిఇఓ రమేష్ కుమార్




నాగర్ కర్నూల్ జిల్లా మార్చి 7 (నగర నిజంను ప్రతినిధి ఎర్రం నాగేంద) ప్రతి విద్యార్థి ఆత్మవిశ్వాసం అలవర్చుకోని జీవితంలో ముందుకు సాగాలని, ముఖ్యంగా పుస్తక పఠనంతో విమర్శనాత్మక ఆలోచన నైపుణ్యాలను పెంపొందించుకోవాలని నాగర్ కర్నూల్ జిల్లా విద్యాశాఖ అధికారి ఏ రమేష్ అన్నారు. గురువారం ఉప్పునుంతల మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కస్తూర్బా పాఠశాల, ప్రాథమిక పాఠశాలను డిఇఓ రమేష్ కుమార్ ఆకస్మిక తనిఖీ చేశారు.

**• ఈ సందర్భంగా పాఠశాలల విద్యార్థులతో ఆయన మాట్లాడుతూ...**
ప్రతిరోజు పుస్తక పఠనం చేయడం ద్వారా విమర్శనాత్మక ఆలోచనా నైపుణ్యాలను ప్రోత్సహిస్తుందని కీలకమైన ఆలోచనా సామర్థ్యాలు, జ్ఞాపకశక్తి పెంపొందుతుందన్నారు. విద్యార్థులు మంచి పుస్తకాలు చదవడం వల్ల విద్యార్థుల భాషా నైపుణ్యాలను అభివృద్ధి చెందుతుందని చెప్పారు. కస్తూర్బా పాఠశాలలో విద్యార్థులు నిర్వహిస్తున్న కరాటే శిక్షణను పరిశీలించారు. విద్యార్థులు ఏకాగ్రతతో చదువుకొని రానున్న పదవ తరగతి పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించి తల్లిదండ్రులకు, పాఠశాల ఉపాధ్యాయులకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు.అదేవిధంగా ప్రాథమిక పాఠశాలలో నిర్వహించిన విద్యార్థుల స్వయం పరిపాలన దినోత్సవంలో డిఇఓ పాల్గొన్నారు. ఈరోజు విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థినిలకు పాఠాలు బోధించిన విద్యార్థులను డిఇఓ అభినందించి బహుమతులను అందజేశారు.పాఠశాలలో ఇలాంటి కార్యక్రమాలను నిర్వహించి విద్యార్థులను పాఠశాల స్థాయి నుండే నాయకత్వ లక్షణాలను పెంపొందించాలని డీఈవో ఉపాధ్యాయులకు సూచించారు. ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బిచ్చ నాయక్, సైదాబాను ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.

## ఘనంగా పేరెంట్స్ మీటింగ్



కొల్లాపూర్ మార్చి 7 ( నగరనిజం ప్రతినిధి ఎర్రం నాగేంద్రం) పానుగల్ మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో మహిళా దినోత్సవంను పురస్కరించుకొని ఉపాధ్యాయులు విద్యార్థుల పేరెంట్స్ (తల్లులను) పాఠశాలకు ఆహ్వానించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మరియు పాఠశాల ఉపాధ్యాయ బృందం విద్యార్థుల తల్లులను శాలువా, పుష్పగుచ్ఛంచే సన్మానించారు. అనంతరం విద్యార్థులచే పేరెంట్స్ (తల్లులకు) పాదాభివందనం చేయించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పద్మ, ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## పేద కుటుంబాలకు కొండంత అండ కళ్యాణలక్ష్మీ, షాదీముబారక్ పథకం

**• ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి**



నగర నిజం తాండూర్ ప్రతినిధి మార్చ్ 7:వికారాబాద్ జిల్లా తాండూర్ నియోజకవర్గం బషీరాబాద్ మండల కేంద్రంలోని రైతు వేదికలో బషీరాబాద్ మండలానికి చెందిన 98 మంది లబ్ధిదారులకు రూ. 98,11,368 విలువ గల కళ్యాణలక్ష్మీ, షాదీముబారక్ చెక్కులను ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి స్థానిక నాయకులు, అధికారులతో కలిసి లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమం లో సీనియర్ నాయకులు వెంకటేష్ మహారాజ్, బషీరాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ మాధవ రెడ్డి, వెంకట్రాంరెడ్డి, అజయ్ ప్రసాద్, మహిళలు, ప్రజలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బ్యాంక్ అధికారులు సరైన భద్రత ఏర్పాటు చేసుకోవాలి

**• పేట జిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్**



నారాయణ పేట, మార్చి 7, ( నగర నిజం ): శుక్రవారం ఉదయం నారాయణపేట జిల్లా ఎస్పీ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్ జిల్లా పరిధిలోని అన్ని బ్యాంకుల అధికారులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి బ్యాంకుల వద్ద భద్రత పై తగిన సలహాలు భద్రత పరమైన సూచనలు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ... ఇటీవల పలు ప్రాంతాలలో బ్యాంకులలో జరిగిన దొంగతనాలను ఉద్దేశించి, అలాంటి సంఘటనలు నారాయణపేట జిల్లా నందు జరగకుండా బ్యాంకు అధికారులు తమ తమ బ్యాంకులకు సంబంధించి పకడ్బందీగా భద్రతా ఏర్పాట్లు చేసుకోవాలనే ఉద్దేశంతో ఈ సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. బ్యాంకుల లోపల మరియు వెలుపల అన్ని ప్రదేశాలలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని, సీసీ కెమెరాలు తరచుగా పనిచేస్తున్నాయా లేదా అని చెక్ చేసుకోవాలని సూచించారు. బ్యాంకులలో దొంగతనాలు లేదా మోసాలకు గురయ్యే అవకాశాన్ని అరికట్టేందుకు సెక్యూరిటీ అలారం వ్యవస్థ తప్పనిసరి ఏర్పాటు చేసుకోవాలని మరియు బ్యాంకుల వద్ద ఏటీఎంల వద్ద సెక్యూరిటీ గార్డ్స్ తప్పకుండా ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. అధిక మొత్తంలో బ్యాంకులకు నగదు బదిలి మరియు తీసుకొచ్చే సమయంలో పోలీసుల భద్రత తీసుకోవాలని కోరారు. ఎటిఎం లలో నగదును లోడ్ చేసేటప్పుడు సరైన జాగ్రత్తలు తీసుకోవాలని, అక్కడ సీసీ కెమెరాలు నిరంతరం పనిచేసేలా ఎప్పటికప్పుడు తనిఖీ చేసుకోవాలని సూచించారు. బ్యాంకు అధికారులు ఎమర్జెన్సీ సమయంలో డయల్ 100 లేదా 24/7 నారాయణపేట పోలీస్ కంట్రోల్ రూమ్ నంబర్ 8712670399 కి సమాచారం ఇవ్వాలని సూచించారు. బ్యాంకుల వద్ద లోపల ఎవరైనా అనుమానాస్పదంగా కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు.బ్యాంకు పరిసరాలలో, ఎటిఎం ల వద్ద పెట్రోలింగ్ పెంచడం జరిగిందని, ప్రతి ఏటీఎం బ్యాంకుల వద్ద పాయింట్ బుక్స్ ఏర్పాటు చేసి పోలీసులు ప్రతిరోజు తప్పకుండా తనిఖీలు నిర్వహించాలని తెలిపారు. సైబర్ మాసాలపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించి, సైబర్ నేరాలను అరికట్టాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సిఐలు శివ శంకర్, రామ్ లాల్, రాజేంద్రర్ రెడ్డి, సైదులు, ఎస్ఐ లు, బ్యాంకు మేనేజర్లు, తది తరులు పాల్గొన్నారు.

## పేట జిల్లా ఎస్పీని కలిసిన మక్తల్ సీఐ రామ్ లాల్



నారాయణపేట,మార్చి7,( నగర నిజం ): పేట జిల్లాలోని మక్తల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ గా సిఐ రామ్ లాల్ బాధ్యతలు స్వీకరించిన అనంతరం శుక్రవారం ఉదయం జిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్ గారిని ఎస్పీ కార్యాలయంలో పూల మొక్క అందించి మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది ఎస్పీ నూతన సిఐ కి శుభాకాంక్షలు తెలిపి, సర్కిల్ పరిధిలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా శాంతి భద్రతలు పరిరక్షిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండి చట్ట వ్యతిరేక కార్యక్రమాలు నిర్వహించే వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని ఎస్పీ తెలిపారు.

## ఇందిరమ్మ ఇళ్ల పథకంలో పైరవీలకు తావులేకుండా పారదర్శకంగా అమలు

**• ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి**



నగర నిజం తాండూర్ ప్రతినిధి మార్చ్ 7:::::వికారాబాద్ జిల్లా తాండూర్ నియోజకవర్గం బషీరాబాద్ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికై మెడల్ గ్రామ పంచాయతీగా ఎంపికైన ఖాశీంపూర్ గ్రామస్తులతో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి పాల్గొని ప్రసంగించారు.

**ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...**

మొదటి విడతగా ఖాశీంపూర్ గ్రామ పంచాయతీకి 132 ఇండ్లు మంజూరు చేయడం జరిగింది.ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక పూర్తి స్థాయిలో పారదర్శకంగా జరిగింది. అలాగే ఇళ్ళు మంజూరైన లబ్ధిదారులు వెంటనే పనులు ప్రారంభించాలని అన్నారు. ప్రభుత్వపరంగా ఇండ్ల నిర్మాణానికై పూర్తి స్థాయిలో సహాయ సహకరాలు అందిస్తామన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తాండూరు నియోజకవర్గానికి 3500 ఇండ్లు మంజూరు చేయడం జరిగింది. అతి త్వరలో నియోజకవర్గ వ్యాప్తంగా ప్రతి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడం జరుగుతుందని అన్నారు. ప్రభుత్వం దగ్గర మూడు రకాలైన జాబితాలు సిద్ధంగా ఉన్నాయి. దశల వారీగా అందరికీ ఇండ్ల నిర్మాణానికై రూ.5 లక్షలు ఆర్థిక సహాయాన్ని అందిస్తామన్నారు. ఇంటి పని ప్రారంభించిన తర్వాత నాలుగు దఫాలుగా పూర్తి స్థాయిలో ఆర్థిక సహాయం నేరుగా లబ్ధిదారులకే డబ్బులు జమ చేయడం జరుగుతుందాన్నారు.ఈ కార్యక్రమం లో జడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ మాధవరెడ్డి, అజయప్రసాద్,వెంకట్రాంరెడ్డి, వెంకటేష్ మహారాజ్ ప్రజలు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ వెంకట సాయి ఉన్నత పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం




నారాయణపేట, మార్చి 7,( నగరనిజం): శుక్రవారం రోజున శ్రీ వెంకట సాయి హైస్కూల్లో స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా జరుపుకోవడం జరిగింది . ఇందులో భాగంగా ఈరోజు ఒకరోజు కలెక్టర్గా వ్యవహరించిన రమ్య డీఈవోగా మౌనిక ఎంఈఓ గా రామానాయుడు కరెస్పాండెంట్ గా వైష్ణవి ప్రిన్సిపాల్ గా వెంకటేష్ అదేవిధంగా తెలుగు ఉపాధ్యాయురాలుగా సంధ్య గోదావరి హిందీ ఉపాధ్యాయినిగా విగ్నేష్ మ్యాథ్స్ ఉపాధ్యాయునిగా శశివర్ధన్ రెడ్డి పూజ ఇంగ్లీష్ ఉపాధ్యాయునిగా నవీన్ ఈవీఎస్ ఉపాధ్యాయురాలుగా రాజేశ్వరి చక్కగా బోధించడం జరిగింది అనంతరము విద్యార్థులకు బహుమతుల ప్రధానోత్సవం జరిగింది ఇందులో పాఠశాల కరెస్పాండెంట్ కే చిన్నారెడ్డి అదేవిధంగా ఉపాధ్యాయ బృందం జ్యోతి రేణుక రామలింగయ్య కిషోర్ జగన్ తదితరులు పాల్గొన్నారు.

## నారాయణపేట జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు



నారాయణపేట, మార్చి 7,( నగర నిజం ):నారాయణపేట జిల్లా కేంద్రంలోని 12వ వార్డులో బార్ పేట్ వీధిలో గత కొన్ని సంవత్సరాల నుండి చేదుడు బావి ఉన్న స్థలము ఆక్రమణకు గురి అవుతున్న సందర్భంగా ఈరోజు జిల్లా కలెక్టర్కు మున్సిపల్ కమిషనర్ కు బార్పేట్ వీధికి చెందిన ప్రజలు బాపనపల్లి రాము ఆధ్వర్యంలో ఫిర్యాదు చేయడం జరిగిన సందర్భంగా ఆక్రమణకు గురి అయిన స్థలాన్ని వెంటనే మున్సిపల్ కమిషనర్ గారు చర్య తీసుకుని అక్కడ నాగ దేవత విగ్రహాలు స్థలాలు మారిపిడి చేసి ముందుకు తీసుకు రావడం జరిగింది గోడ కట్టి ఆక్రమణకు గురిచేసిన సందర్భంగా ఆక్రమణను తొలగించి గత 50 సంవత్సరాల ఉన్న స్థలం యధావిధిగా ప్రజల సౌకర్యార్థం తిరుగుటకు పూజలు చేస్తుండగా కొనుటకు అనుకూలంగా చేయుటకు అవకాశం చేయగలరని కోరుతున్నాం అక్కడున్న మహిళా సంఘాల వారు ఫిర్యాదు మేరకు ప్రభుత్వం వెంటనే చర్య తీసుకొని న్యాయం చేయాలని కోరుతున్నారు.

నగరనిజం

8 శనివారం,మార్చి,2025

## విద్యారంగంలో మహిళా ఉపాధ్యాయుల పాత్ర వెలకట్టలేనిది



నారాయణపేట, మార్చి 7, ( నగరనిజం):జిల్లా విద్యాధికారి గోవింద రాజు లు రేపు అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని నేడు పి ఆర్ టి యు టీ ఎస్ నారాయణ పేట జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఒక ప్రైవేట్ పాఠశాల లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి గోవింద రాజులు ముఖ్య అతిథిగా హాజరై జిల్లా లోని అన్ని ఉన్నత పాఠశాల ల మహిళా ప్రధానోపాధ్యాయురా ల్లు , కేజీబీవీ లకు సన్మానం చేసి ప్రసంగించారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యారంగంలో మహిళా ఉపాద్యాయినీల పాత్ర కీలకంగా మారిందని, వారి సేవలు వెలకట్టలేనివని పేర్కొంటూ, ఆడ పిల్లలు చక్కగా చదువుకొనే విధంగా ప్రతి ఒక్కరూ భాధ్యతగా మెలగాలని కోరారు. అదేవిధంగా విధంగా సమసమాజ నిర్మాణంలో మహిళలకు చక్కని ప్రాధాన్యం ఏర్పడడం శుభ సూచకమని గుర్తు చేశారు. ఈ సందర్భంగా పి ఆర్ టి యు టీఎస్ జిల్లా అధ్యక్షులువై. జనార్ధన్ రెడ్డి మాట్లాడుతూ మహిళా టీచర్ల సంక్షేమం కోసం ఎల్లపుడు ముందు ఉంటుంది అని అన్నారు.ఈ సందర్భంగా మహిళా టీచర్ ల ను ఘనంగా సన్మానం చేశారు.ఈ కార్యక్రమం లో మాజీ అధ్యక్షులు పి నరసింహ రెడ్డి ఏ ఎం ఓ విద్యాసాగర్, ఏసీ జీవో ఆంజనేయులు, డీఎస్ఓ భాను ప్రకాష్,యాదయ్య శెట్టి ఎంఈఓ కృష్ణారెడ్డి, అనిల్ గౌడ్, రాజు నాయక్,మహిళా ఎంఈఓ లు గాయత్రి, మనోరంజని, జీసీడో నర్మదా, సిహెచ్ఎం లు అనురాధ, అన్నపూర్ణ, చంద్రకళ తదితరులు పాల్గొన్నారు

## వెంకటేశ్వరస్వామి వారి కళ్యాణ మహోత్సవంలో పాల్గోన్న వ్యవసాయ శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు

- పాల్గోన్న రాష్ట గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు,



ఖమ్మం : మార్చి 7, ( నగర నిజం ప్రతినిధి ): ఖమ్మం జిల్లా మధిర నియోజకవర్గం ఎర్రుపాలెం మండలం జమలాపురం క్షేత్రంలో శ్రీ.శ్రీ.శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో నూతనంగా నిర్మించిన వకుళ మాత కళ్యాణ మండపంలో స్వామివారి కల్యాణ మహోత్సవంలో వ్యవసాయ శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు పాల్గొని, స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించారు..ఈ కార్యక్రమంలో ఖమ్మం పార్లమెంట్ సభ్యులు శ్రీ రామసహాయం రఘురాం రెడ్డి రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, డిసిసి అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, సాధు రమేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మక్తల్‌లో సబ్ రిజిస్టర్ కార్యాలయం కోసం స్థలం పరిశీలన

- మక్తల్ ఎమ్మెల్యే శ్రీ వాకిటి శ్రీహరి



నారాయణపేట, మార్చి 7,(నగరనిజం):నారాయణపేట జిల్లాలోని మక్తల్ నూతన సబ్ రిజిస్టర్ కార్యాలయ నిర్మాణం కొరకు స్థల పరిశీలన చేసిన స్థానిక శాసనసభ్యులు డా. వాకిటి శ్రీహరి గారు. త్వరితగతిన సబ్ రిజిస్టర్ కార్యాలయ నిర్మాణం పూర్తి చేసేలా అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ లక్ష్మారెడ్డి , మాజీ ఎంపీపీ చంద్రకాంత్ గౌడ్ మరియు ముఖ్య నాయకులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## ముస్లిం మైనార్టీ వర్గానికి ఎమ్మెల్యేల కోటాలో ఎమ్మెల్సీ స్థానం కేటాయించాలని మహమ్మద్ రసూల్ ప్రభుత్వానికి డిమాండ్,



ఖమ్మం మార్చి 7, ( నగర నిజం బ్యూరో ):ముస్లిం మైనార్టీ వర్గానికి ఎమ్మెల్యేలు కోటాలో ఎమ్మెల్సీ కేటాయించాలని మహ్మద్ రసూల్ డిమాండ్ చేశారు.కాంగ్రెస్ పార్టీ ముస్లిం మైనార్టీలకు తీవ్ర అన్యాయం చేస్తుందన్నారు.క్యాబినెట్ లో ఒక్క మైనార్టీ మంత్రి కూడా లేరని అన్నారు.ఖమ్మం జిల్లాలో ఎంతమంది మైనారిటీలు కాంగ్రెస్ పార్టీలో ఏళ్లుగా పనిచేస్తున్న ఒక్క నామినేటెడ్ పోస్ట్ ఇవ్వలేదన్నారు. 14 శాతం ముస్లిమ్స్ లో ఉన్న రాష్ట్రంలో ముస్లిం మైనార్టీలకు న్యాయం జరగటం లేదని ఆరోపించారు.నామినేటెడ్ పదవులలో ముస్లిం మైనార్టీలకు ప్రాధాన్యత ఇవ్వాలని డిమాండ్ చేశారు.

## ప్రైవేట్ మెడికల్ మాఫియాపై ఆదివారం రౌండ్ టేబుల్ సమావేశం

- బహుజన్ సమాజ్ పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు చెరుకుపల్లి నాగేశ్వరావు.



ఖమ్మం : మార్చి 7, ( నగర నిజం ప్రతినిధి ):ఖమ్మం : బహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో బహుజన్ సమాజ్ పార్టీ కార్యాలయంలో ది:09-03-2025 ఆదివారం ఉదయం 11:00 గంటలకు ఖమ్మం నగరంలో జరుగుతున్న ప్రవేట్ ఆసుపత్రిల మెడికల్ మాఫియా పై రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించడం జరుగుతుందని బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు చెరుకుపల్లి నాగేశ్వరావు తెలిపారు శుక్రవారం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఖమ్మం పట్టణంలో మెడికల్ హాస్పిటల్ దందా మెడికల్ మాఫియాకు అడ్డు అదుపులేదని నియంత్రించాల్సిన అధికారులు నిమ్మకు నీరు ఎత్తనట్టుగా ఉన్నారని గ్రామాల నుంచి వచ్చే రోగుల దగ్గర వేల రూపాయల దగ్గర నుంచి మొదలుకొని లక్షల రూపాయలు దండుకుంటున్నారని ఆరోపించారు అవసరం లేకపోయినా అనేక టెస్టుల పేర్లతో దోపిడీ చేస్తున్నారని అనేక లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించి ఆడ శిశు వులను హత్య చేస్తున్నారని మండిపడ్డారు ఈ కార్యక్రమంలో బీఎస్పీ జిల్లా ప్రధాన కార్యదర్శి మిర్యాల నాగరాజు జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ పల్లెపొంగు విజయకుమార్ పాలేరు అసెంబ్లీ అధ్యక్షుడు మట్టే నాగేశ్వరరావు లు పాల్గొన్నారు .

## ప్రైవేట్ పాఠశాల దీటుగా ప్రభుత్వ పాఠశాల విద్య నాణ్యత మైన ఉంది

- మండల అభివృద్ధి అధికారి గోవిందరావు



కొల్లాపూర్ మార్చి 7 (నగరనిజం ప్రతినిధి ఎర్రం నాగేంద్రం) :సమాజంలో విద్యార్థుల పాత్ర చాలా గొప్పదని మండల అభివృద్ధి అధికారి గోవిందరావు అన్నారు. పాన్గల్ మండలం తెల్ల రాళ్లపల్లి తండాలో ప్రాథమిక పాఠశాల లో స్వయం పరిపాలన దినోత్సవం కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మండల అభివృద్ధి అధికారి గోవిందరావు మాట్లాడుతూ.. ప్రైవేటు పాఠశాల దీటుగా ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తుందని గుర్తు చేశారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు ఆటపాట పాటు క్రీడ రంగంలో గానీ విద్యారంగంలో గాని ప్రభుత్వ పాఠశాల లో చదువుకున్న విద్యార్థులే గొప్ప ప్రయోజకులు అయ్యారని గుర్తు చేశారు. ప్రభుత్వ పాఠశాలలను పిల్లలను చదివించాలని వారు గుర్తు చేశారు. ఈ పాఠశాలలో విద్యార్థులు ఒక్కటి సంస్కృతి కార్యక్రమం తో పాటు గిరిజన సంప్రదాయ పద్ధతులు దుస్తులు ధరించి నృత్యం చిన్నారి విద్యార్థులు తల్లితండ్రులను ఆకర్షణ చేయడం జరిగిందని గుర్తు చేశారు. గిరిజన పాఠశాలలో ఎంతోమంది విద్యార్థులు చదివి గొప్ప ప్రయోజకులు అయ్యా నన్ను గుర్తు చేశారు. గత 30 సంవత్సరాల నుండి విద్యను ప్రోత్సహిస్తూ పాఠశాల దాతగా నిలిచిన మాజీ విద్యా కమిటీ చైర్మన్ విద్య అభిమానులకు ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు ఉన్నత అధికారులు ఘనంగా సన్మానం చేయడం జరిగింది. అనంతరం వివిధ కార్యక్రమంలో గెలుపు పొందిన విజేతలకు మండల అభివృద్ధి అధికారి గోవిందరావు ఎంపీ ఓ రఘు రాములు విద్య కమిటీ చైర్మన్ చిట్టెమ్మ ప్రధానోపాధ్యాయులు చైతన్య బహుమతులు ప్రధానం చేశారు.

## పాతపల్లి గ్రామం నుండి కొల్లంపల్లి వరకు మట్టి రోడ్డు మంజూరు

మట్టి రోడ్డుకు రూ,22 లక్షలు మంజూరు



నారాయణపేట,మార్చి 7, (నగరనిజం):నారాయణపేట జిల్లాలోని ధన్వాడ మండలంలోని పాతపల్లి గ్రామం నుంచి నారాయణపేట మండలం కొల్లంపల్లి గ్రామం వరకు 22 లక్షల రూపాయలతో మట్టి రోడ్డును గౌరవ ఎమ్మెల్యే డా చిట్టెం పర్ణిక రెడ్డి మంజూరు చేయించారు. ఈరోజు ఆ మట్టి రోడ్డును ఎంపీడీఓ గారు భూమి పూజ చేసి శంకుస్థాపన చేశారు. ఈ రోడ్డు వలన దాదాపు 200 మంది రైతులకు ప్రయోజనం కలుగుతుంది. పాతపల్లి గ్రామం నుంచి జిల్లా కేంద్రానికి దూరం కూడా తగ్గనుంది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వ్యక్తిగత సహాయకుడు చిట్టెం మాధవ రెడ్డి గారు, రైతులు మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

## పార్ట్ టైమ్ అధ్యాపకులను ప్రభుత్వం ఆదుకోవాలి: టి జి ఆప్ట



కొల్లాపూర్ మార్చి 7 నగరనిజం శుక్రవారం తెలంగాణ రాష్ట్ర ఉన్నతవిద్యామండలి వైస్ చైర్మన్ ఎస్ కె మహమూద్ ను కలిసి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పనిచేస్తున్న 800 పార్ట్ టైం అధ్యాపకుల సమస్యలు వివరించడం జరిగింది. పార్ట్ టైం అధ్యాపకులను ప్రభుత్వం ఆదుకోవాలని అందరూ పార్ట్ టైం అధ్యాపకులకు 12 నెలల జీతం ఇవ్వాలని /బేసిక్ పే ఇవ్వాలని/ఎంటిఎస్ ఇవ్వాలని తెలంగాణ పార్ట్ టైం అధ్యాపకుల సంఘం (టిజిఆప్ట) నాయకులు ఈ సందర్భంగా ఆయనను కోరారు. ఈ సందర్భంగా వైస్ చైర్మన్ మాట్లాడుతూ... ప్రభుత్వం తో మాట్లాడి మీ సమస్యకు పరిష్కారం చూపిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో టిజిఆప్ట వ్యవస్థాపక అధ్యక్షులు డా. బి రవీందర్ గౌడ్, రాష్ట్ర అధ్యక్షులు డా. ఎస్. కిరణ్ గౌడ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా. ఎర్రం నాగేంద్రం, వైస్ ప్రెసిడెంట్ డా. మరపాల కుమార స్వామి, వర్కింగ్ ప్రెసిడెంట్ డా. పి.శ్రీలక్ష్మి రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ లు డా. బిక్షమయ్య,డా. మంచాల లింగస్వామి, డా.రగాళ్ల గంగాధర్, సైఫాబాద్ కళాశాల అధ్యక్షులు డా. టి శేఖర్ గౌడ్, ఉపాధ్యక్షులు డా.ఎస్ వెంకట్, డా. కాటేపాగ యుగందర్, డా. జి శ్రీనివాసులు, డా. విఠల్, డా రాము, డా.ఏడు కొండలు, డా.కంచి రాజేష్ , డా.మహేష్ , డా ఎర్రోళ్ల లక్ష్మణ్, డా. దాత్రిక స్వప్న, డా.భీమ్ రావు, డా. పల్లవి, డా. రాము, డా. మాధవి, డా. మహతి, డా సుభాష్, డా. శ్రీవైష్ణవ వేణుగోపాల్, డా.వావిల్ల కుమారస్వామి, డా రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

## ఖబర్ధార్ గూడెం మహిపాల్ రెడ్డి నోరు అదుపులో పెట్టుకో ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్



ఖమ్మం : మార్చి 7, ( నగర నిజం ప్రతినిధి ):ఎదులాపురం మున్సిపాలిటీ,వరంగల్ క్రాస్ రోడ్ పరిధిలో ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్ మాట్లాడుతూ ఖబర్ధార్ పటాన్ చెరువు ఎం ఎల్ ఎ గూడెం మహిపాల్ రెడ్డి నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలని అన్నారు.బి ఆర్ ఎస్ పార్టీ లో ఎం ఎల్ ఎ గా గెలిచి బతకడానికి కాంగ్రెస్ పార్టీ లోకి వచ్చి కాంగ్రెస్ పార్టీ నీ దుర్భాషలాడి,అవమాన పరిచి,అప్రతిష్టపాలు చేస్తే ఊరుకునేది లేదన్నారు.కాంగ్రెస్ పార్టీ నీ ఒక్క మాట అన్న ఊరుకునేది లేదన్నారు.దుర్భాషలాడిన గూడెం మహిపాల్ రెడ్డి నీ వెంటనే సస్పెండ్ చేయాలని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ నీ కోరతామని అన్నారు.త్వరలో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ నీ కలిసి డిసిప్లినరీ యాక్షన్ తీసుకోవాలని కోరతామన్నారు.ఈ సందర్భంగా ఎం ఎల్ ఏ గూడెం మహిపాల్ రెడ్డి పై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్.

## అధికారులతో సమీక్ష సమావేశం

- మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి



నారాయణపేట,మార్చి7,(నగర నిజం ):నారాయణపేట జిల్లాలోని మక్తల్ ఎంపిడిఓ కార్యాలయంలో ముందస్తుగా వేసవిని దృష్టిలో పెట్టుకొని ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన స్థానిక శాసనసభ్యులు డా.వాకిటి శ్రీహరి గారు. ఈ వేసవిలో నియోజకవర్గంలోనీ ప్రతి గ్రామానికి త్రాగు నీరు అందించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎక్కడైనా సమస్యలు ఎదురైతే వెంటనే ముఖ్యనాయకుల దృష్టికి తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, మండల అధ్యక్షులు మరియు ముఖ్యనాయకులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుడు శివకుమార్కు ఘన సన్మానం



నారాయణపేట, మార్చి 7,( నగర నిజం):బదిలీలలో మహబూబ్ నగర్ జిల్లాకు బదిలీ అయినా ఉపాధ్యాయుడు శివకుమార్ గారికి కొండ్రోని పల్లి ప్రధానోపాధ్యాయులు రవివర్మ కృష్ణకుమార్ ఘనంగా సన్మానం చేశారు.ఈ సందర్భంగా గ్రామస్తులు విద్యార్థులు, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు శివ కుమార్ గారి సేవలను కొనియాడుతూ వారితో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకోవడం జరిగింది. కార్యక్రమంలో నారాయణపేట తపస్ జిల్లా ఉపాధ్యక్షులు రమేష్ జిల్లా కార్యవర్గ సభ్యులు సికిందర్,తిరుపతయ్య మరియు మండల బాద్యులు సురేష్ కుమార్, రాములు, రాజశేఖర్, నరేందర్, ప్రేమ్, తులసీరామ్, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## కేవలం మంత్రుల నియోజక వర్గాలకే నిధులు

- బిఆర్ఎస్ బాటలోనే కాంగ్రెస్ ప్రభుత్వం నడుస్తోంది
- బిజెఎల్పి నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి



**హైదరాబాద్ మార్చ్ 7 (నగర నిజం న్యూస్ ): కేవలం మంత్రుల నియోజక వర్గాలకే నిధులు ఇస్తున్నారని తెలంగాణ బిజెఎల్పి నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి తెలిపారు. బిఆర్ఎస్ బాటలోనే కాంగ్రెస్ ప్రభుత్వం నడుస్తోందని అన్నారు. బిఆర్ఎస్ పాలనలో 3 నియోజక వర్గాలకే నిధులు వచ్చేవని చెప్పారు. ఉత్తర తెలంగాణ ప్రాజెక్టులను ప్రభుత్వం పట్టించుకోవట్లేదని విమర్శించారు. చనాఖా- కొరాట ప్రాజెక్టులను ఎందుకు పూర్తి చేయటం లేదని ప్రశ్నించారు. చిన్న ప్రాజెక్టులను కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి చేయటం లేదని, ఆదిలాబాద్ అభివృద్ధిపై ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని ఏలేటి మహేశ్వర్ రెడ్డి మండిపడ్డారు.**

# ఎండ తీవ్రత వల్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- వేసవి కాలంలో వృద్ధులు పిల్లలు జాగ్రత్తగా ఉండాలి
- అవసరమైతే తప్ప బయట తిరగకూడదు
- బిపి షుగర్ ఉన్నవారు ప్రతిరోజు మందులు వాడాలి
- ఆరోగ్య సమస్య ఉన్నప్పుడు దగ్గరలోని ఆసుపత్రిని సంప్రదించాలి
- వికారాబాద్ జిల్లా వైద్యాధికారి వెంకటరవణ



వికారాబాద్ జిల్లా ప్రతినిధి మార్చి 7 నగరనిజం : ఎండ తీవ్రత వల్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వికారాబాద్ జిల్లా వైద్యాధికారి వెంకటరమణ ప్రజలకు సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవికాలంలో వృద్ధులు చిన్నపిల్లలు అవసరమైతే తప్ప బయట తిరగకూడదని డాక్టర్ వెంకటరవణ అన్నారు. వికారాబాద్ జిల్లా పరిధిలోని ఆయా గ్రామాల ప్రజలు వేసవికాలని దృష్టిలో పెట్టుకొని అవసరమైతే తప్ప బయట తిరగకూడదని తెలిపారు. చిన్నపిల్లలు వృద్ధులు ఉదయం 11 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు నీడ ప్రాంతాల్లో ఉండాలని ఆయన తెలియజేశారు. చిన్న పిల్లలు, వృద్ధులు ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని జాగ్రత్తగా ఉండాలని అన్నారు. బీపీ షుగర్ ఉన్నవారు వేసవికాలంలో ప్రతిరోజు వారి మోతాదులో మెడిసిన్ తీసుకోవాలని తెలిపారు. వికారాబాద్ జిల్లా పరిధిలో మొత్తం 25 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ఉన్నాయని, 154 సబ్ సెంటర్లు ఉన్నాయన్నారు. కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు నాలుగు, బస్తీ దవకాన 4, యూపీఎస్ రెండు ఉన్నాయని తెలిపారు. జిల్లా పరిధిలోని ఆయా మండలాల పరిధిలోని ఎండ తీవ్రతకు గురైనప్పుడు దగ్గరలోని చికిత్స అందించే హాస్పిటల్ లకు వెళ్లాలని సూచించారు. ఎండ తీవ్రత వల్ల నీరసం సంభవించకుండా కొబ్బరి నీరు, ఫ్రూట్స్, జ్యూస్ లాంటివి తీసుకోవాలని అన్నారు. రానున్న ఎండల తీవ్రతను బట్టి ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎండలు ముదిరితే దాహం, జ్వరం, నీరసం, వాంతులు విరేచనాలు ఉన్నప్పుడు ఓ ఆర్ ఎస్ వినియోగించుకోవాలన్నారు. ఓఆర్ఎస్ ప్యాకెట్లు ప్రభుత్వ ఆసుపత్రిలో, ఏఎన్ఎంల దగ్గర ఆశ వర్కర్,అంగన్వాడి సెంటర్లలో, అందుబాటులో ఉంటాయని తెలిపారు. ఎండ వల్ల ఎలాంటి ఆరోగ్య సమస్య సంభవించిన దగ్గరలో వైద్యం అందించే ఆస్పత్రి ఉన్నప్పుడు వెళ్లాలని తెలిపారు. గ్రామీణ ప్రాంతాలలోని పల్లె దావకాన డాక్టర్లు కూడా అందుబాటులో ఉంటారు కాబట్టి ఎలాంటి ఆరోగ్య సమస్య ఉన్న దగ్గర్లో ఉన్న పల్లె దాకా నాకు వెళ్లాలని డాక్టర్ వెంకటరమణ సూచించారు.

# “ఖేలో భారత్ క్రీడోత్సవాలు 2025” బహుమతుల ప్రధానోత్సవం



హైదరాబాద్ మార్చి 7 (నగరనిజం న్యూస్ )అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ కూకట్పల్లి విభాగ్, సికింద్రాబాద్ జిల్లాలోని బేగంపేట్ శాఖ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద మరియు నేతాజీ సుభాష్ చంద్ర బోస్ గారి జయంతి సందర్భంగా “ఖేలో భారత్ క్రిడోత్సవాలు-2025” ఘనంగా నిర్వహించిన విషయం అందరికి తెలిసిందే, ఈ సందర్భంగా ఖేలో భారత్ క్రిడోత్సవ్-2025 బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమం యూనివర్సిటీ పీజీ కాలేజీ నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన ఏబీవీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి “కుమారి కళ్యాణి గారు” మాట్లాడుతూ ఖేలో భారత్ క్రీడోత్సవ్ లో పాల్గొని గెలుపుపొందిన వారికి శుభాకాంక్షలు తెలియజేసి బహుమతులు అందజేశారు.ఈ సందర్భంగా కూకట్పల్లి విభాగ్ కన్వీనర్ శ్రీనాథ్ గారు మాట్లాడుతూ ప్రపంచంలోనే అతి పెద్ద విద్యార్థి సంస్థ %గాాదీవ్రూ% విధ్యారంగా సమస్యలే కాకుండా, విద్యార్థులు మానసికంగా దృఢంగా ఉండాలని మరియు యువతకి డ్రగ్స్ పట్ల అవగాహనా కల్పించారు.ఈ కార్యక్రమంలో సికింద్రాబాద్ జిల్లా కన్వీనర్ బాలకృష్ణ గారు, హైదరాబాద్ మహానగర ఎస్ ఎఫ్ డి కన్వీనర్ పాండురంగ గారు, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు శ్వేత గారు, పీజీ కాలేజ్ ప్రెసిడెంట్ మరియు వైస్ ప్రెసిడెంట్ విజయ్ మరియు ఉదిత్ గారు, కాలేజ్ సెక్రెటరీ అభినయ్, బేగంపేట్ జాయింట్ సెక్రెటరీ కృష్ణ, విద్యార్థి నాయకులు శ్రీకర్, దుర్గేష్, అజయ్ మరియు తదితర విద్యార్థి నాయకులు పాల్గొన్నారు

# ప్రభుత్వం అందించే నష్టపరిహాన్ని సద్వినియోగం చేసుకోవాలి

- జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్




వికారాబాద్ జిల్లా ప్రతినిధి మార్చి 7 నగర నిజం :ప్రభుత్వం అందజేసిన నష్టపరిహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ రైతులకు సూచించారు. శుక్రవారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్లో కొడంగల్ నియోజకవర్గం, దుద్యాల మండలం, హకీంపేట కు సంబంధించిన రైతులకు జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్, తాండూర్ సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, తహశీల్దార్ కిషన్ లతో కలిసి నష్ట పరిహార చెక్కులను జిల్లా కలెక్టర్ అందజేశారు. ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ... పారిశ్రామిక పార్కులో భూములను కేటాయించిన రైతులకు ఒకే దఫాలో నష్టపరిహార చెక్కులను అందజేయడం జరిగిందన్నారు. భూములు కోల్పోయిన రైతులు నష్టపరిహారం తమ కుటుంబాలు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు ఇట్టి డబ్బులను వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు. దుద్యాల మండలం, హకీంపేటలో సర్వే నెంబర్ 252 లో 24 మంది రైతులు 32 ఎకరాల భూమిని బహుళార్ధసాధక పారిశ్రామిక పార్క్ కు తమ భూములను కేటాయించేందుకు సమ్మతి తెలుపనైనది. పారిశ్రామిక పార్కు కు భూములను కేటాయించిన రైతులకు నష్టపరిహారం కింద 6.44 కోట్ల రూపాయల చెక్కులను అందజేయడం జరిగింది.

# బీసీ సంక్షేమ సంఘం మహిళా ప్రధాన కార్యదర్శిగా ఎల్ శ్రావణి నియామకం



హైదరాబాద్ మార్చి 7 (నగర నిజం )బీసీ సంక్షేమ సంఘం మహిళా ప్రధాన కార్యదర్శిగా ఎల్ శ్రావణి నియమితులయ్యారు ఈ మేరకు బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య ఆమెకు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆర్ కృష్ణయ్య మాట్లాడుతూ స్థానిక సంస్థల విద్య ఉద్యోగ రిజర్వేషన్ల పెంపు పట్ల హర్షం వ్యక్తం చేశారు.. నిన్న మంత్రివర్గ సమావేశంలో బీసీల విద్యా, ఉద్యోగ మరియు స్థానిక సంస్థల రిజర్వేషన్లను 42 శాతంకు పెంచుతూ నిర్ణయం తీసుకోవడం పట్ల హర్షం వ్యక్తం చేసారు. ఈ పెంచుతున్న రిజర్వేషన్లను అమలు జరిగే వరకూ కట్టుదిద్దమైన చర్యలు తీసుకోవాలని కోరారు. పెంపుదల వరకు ఒకే.ఇక జనాభా లెక్కల విషయంలో ప్రభుత్వం ఇంతవరకు సరైన స్టాండ్ తీసుకోలేదు. పకడ్బందీ చర్యలు తీసుకోలేదు. లోప బూయిష్టమైన విధానాలు అవనందించింది.1. కౌశ్చనీర్ 77 పాయింట్లు చేశారు. 4 పాయింట్లతో సరిపోతుంది.2. మొత్తం ప్రభుత్వం యంత్రంగాన్ని వినియోగించుకోలేదు. కేవలం నామాత్రంగా ఔట్సోర్సింగ్ వాళ్లను వినియోగించారు. వీరు శ్రద్ధ తీసుకోలేదు.3 రాష్ట్రంలో మొత్తం జనాభా 4 కోట్ల కోట్లకు 10 లక్షల వరకు యున్నట్లు వివిధ ప్రభుత్వ నివేదిక ద్వారా తెలుస్తుంది. ఓటర్ లిస్టు, ప్రకారం పాఠశాల, జూనియర్ కాలేజీ విద్యార్థుల జాబితా ప్రకారం 4 కోట్ల 10 లక్షల ఉన్నారు. ఆధార్ నెంబర్ జాబితా ప్రకారం 4. కోట్ల 10 లక్షలు తేలింది. గ్రోత్ రేటు ప్రకారం 4 కోట్లకు పైగా యుంది. కానీ మొన్న సర్వేలో 3 కోట్ల 55 లక్షల మంది తేలింది ఏ ఒక్క చూసిన 4 కోట్లపై రాష్ట్ర జనాభా ఉన్నది. ఇది సరికాదు. ఈ సర్వేలో కేవలం 15 లక్షల మండి కలిశాయి. రీ సర్వే విదాను తప్పు.4. 0 సర్వేలో పొరపాటు జరగకుండా పగడ్బందీగా జరపాలని కోరాము. కానీ చేయలేదు. గతంలో కులగణనలో మిగిలిపోయిన వారు ఈనెల 16 నుంచి 28 వరకు ఆన్ లైన్ టోల్ ఫ్రీ తో నమోదు చేసుకోవాలని కోరారు. చేశారు కానీ 15 లక్షల మంది మాత్రమే రెస్పాన్స్ అయ్యారు. దీని వలన లక్ష్యం నెరవేరదు. రి సర్వే శాస్త్రీయంగా నిర్వహించాలి. కానీ చేయాలి. మొత్తం ప్రభుత్వ యంత్రాంగం, ప్రభుత్వ ఉద్యోగాలను ఉపయోగించుకోలేదు. ఈ కార్యక్రమంలో నీల వెంకటేష్ జనార్ధన్ సుధాకర్, నందగోపాల్ రామకృష్ణ శ్రీకాంత్ గౌడ్ జయంతి అనంతయ్య ప్రణీత సునీత పృథ్వి రాజేందర్ హరీష్ రాజ్ కుమార్ వేణు తదితరులు పాల్గొన్నారు

# విద్యార్థులు ఉపాధ్యాయులైన వేళ



నారాయణపేట,మార్చి 7,( నగరనిజం): నారాయణపేట జిల్లాలోని మక్తల్ మండల పరిధిలోని కాచివార్ గ్రామంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం స్వయం పరిపాలన దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం ప్రతివగనపర్చిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతుల ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎస్ నిర్మల, ఉపాధ్యాయులు యు. అనిత తదితరులు పాల్గొన్నారు.

# జీవితంలో మొదటి గురువు అమ్మ

- మహిళలు ఉన్నత శిఖరాలను అధిరోహించాలి
- మహిళలు ఆత్మవిశ్వాసంతో సమాజంలో ముందుకు వెళ్లాలి
- అబ్బాయి అమ్మాయి అనే భేదాలు ఉండరాదు
- మగవారి విజయమేనుక మహిళా తప్పక ఉంటుంది
- జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్





వికారాబాద్ జిల్లా ప్రతినిధి మార్చి 7 నగరనిజం:మహిళలను ఆసక్తి ఉన్న రంగాల్లో ప్రోత్సహిస్తే ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని ప్రముఖ బ్యాట్మెంటన్ క్రీడాకారిని, అర్జున అవార్డు గ్రహీత గుత్తా జ్వాల అన్నారు.అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా కలెక్టరేట్ లో టీజిఓ జిల్లా కమిటీ, మహిళా, శిశు, దివ్యాంగ వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వివిధ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసే సమావేశానికి ప్రముఖ బ్యాట్మెంటన్ క్రీడాకారిని, అర్జున అవార్డు గ్రహీత గుత్తా జ్వాల ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడుతూ... మహిళలు సమాజం పట్ల అవగాహనతోపాటు తమ హక్కులపై కూడా అవగాహన కలిగి ఉండాలన్నారు. మహిళలు విద్యను అభ్యసించడంతోపాటు ఆత్మవిశ్వాసంతో సమాజంలో ముందుకు వెళ్లాలని ఆమె తెలిపారు. సామాజిక మాధ్యమాల వల్ల మంచి చెడులను గ్రహిస్తూ సమాజంలో తోటి వారిని, కుటుంబాలలో మంచి మార్పులు తీసుకొచ్చే విధంగా మెసలుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆమె అన్నారు. అమ్మాయి, అబ్బాయి అనే తేడా లేకుండా చిన్ననాటి నుండి అమ్మాయిలను ప్రోత్సహించాలని ఆమె హితవు పలికారు. జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ మాట్లాడుతూ నా జీవితంలో మొదటి గురువు తన తల్లి అన్నారు. బాబా సాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగంలో రూపొందించిన విధంగా సమాజంలో అసమానతలకు గురికాకుండా, మహిళలను సమాన దృష్టితో చూడాలని కలెక్టర్ తెలిపారు.మగవారి విజయం వెనక మహిళల సహకారం తప్పక ఉంటుందని కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లా యంత్రాంగంలో మహిళా ఉద్యోగులు తమకు అప్పజెప్పిన పనులను సక్రమంగా నిర్వహిస్తున్నారని, వారి విధిపట్ల ఉన్న అంకితభావానికి గర్విస్తున్నానని కలెక్టర్ పేర్కొన్నారు. జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా కలెక్టరేట్ లో రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ సాయి చౌదరి, వైస్ చైర్మన్ డాక్టర్ సత్యనారాయణ గౌడ్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. రక్తదానం చేసిన వారిలో కలెక్టర్ సిసి నరేందర్, డిపిఆర్ఓ సిబ్బంది సతీష్ కుమార్ లతో పాటుగా వివిధ శాఖలకు సంబంధించిన సిబ్బంది పాల్గొన్నారు.బొమ్మారాస్ పేట్ ఆశ్రమ పాఠశాల మహిళల ఉపాధ్యాయులు చేసిన బంజార నృత్యం, భరత నాట్యం చూపరులను ఎంతగానో ఆకట్టుకుంది.మహిళా దినోత్సవ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు లింగ్యా నాయక్, సుధీర్, అసిస్టెంట్ కలెక్టర్ ఉమా హారతి, సిడబ్ల్యూసి చైర్ పర్సన్ వెంకటేష్, డిపిఒ జయసుధ, డిపిఆర్ఓ చెన్నమ్మ, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.అనంతరం క్రీడల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన మహిళా క్రీడాకారులకు, కలెక్టరేట్, మున్సిపల్, రెవెన్యూ, విద్య, వైద్య, పోలీస్ మహిళా సిబ్బంది, అంగన్వాడి, మహిళా సంఘాల సభ్యులకు బహుమతులను అంద జేశారు. కలెక్టరేట్ లో నిర్వహించిన రంగోలి, మ్యూజికల్ చైర్, చెస్ పోటీలో పాల్గొన్న విజేతలకు బహుమతులు, రక్తదానం చేసిన సిబ్బందికి అతిధుల చేతుల మీదుగా ప్రశంస పత్రాలను అందజేశారు.

# 10 న మరికల్లో అంబలి కేంద్రం ప్రారంభం

- మరికల్ మాజీ సర్పంచ్ కస్పె లక్ష్మయ్య





నారాయణపేట,మార్చి 7,( నగర నిజం ): నారాయణపేట జిల్లాలోని మరికల్ మండల కేంద్రంలో ఈ నెల 10 న అంబలి కేంద్రాన్ని మరికల్ పట్టణంలోని శివగంగ వాటర్ ప్లాంట్ కేంద్రం దగ్గర ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు మరికల్ గ్రామ మాజీ సర్పంచ్ కస్పె లక్ష్మయ్య శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తెలిపారు. ఈ అంబలి కేంద్రాన్ని గత 22 సంవత్సరాల పాటుగా నిర్వహిస్తున్నట్లు ఆయన వివరించారు. మరికల్ పట్టణంలోని శివగంగ వాటర్ ప్లాంట్ దగ్గర ఉదయం 10 గంటలకు ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి పట్టణ ప్రజలు, వివిధ పార్టీల మాజీ ప్రజా ప్రతినిధులు, పార్టీల అధ్యక్షులు, మండల పాత్రికేయులు, విశ్వహిందూ పరిషత్, బజరంగ్దళ్, మరికల్ యువకమండలి కమిటీ సభ్యులు తప్పనిసరిగా హాజరుకావాలని ఆయన కోరారు. ఈ విలేకరుల సమావేశంలో నాయకులు కస్పే సతీష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# 98 మందికి కోటి రూపాయల చెక్కులు పంపిణి చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య




మొయినాబాద్,07(నగర నిజం): దేశంలోనే తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుమల రేవంత్ రెడ్డి ఎంతో కృషి చేస్తున్నారని అందులో భాగంగా మహిళల కోసం పెద్దపీత వేశారని చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య, రంగారెడ్డి జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ మధుసుధన్రెడ్డిలు పేర్కొన్నారు. శుక్రవారం మొయినాబాద్ మండల పరిషత్ కార్యాలయంలో మండల తహసిల్దార్ గౌతమ్కుమార్తో కలిసి మండలానికి సంబంధించిన 98 మందికి మంజూరైన కళ్యాణలక్ష్మి చెక్కులు 91, షాదీముబారక్ ఏడు మొత్తం కోటి రూపాయల వరకు చెక్కులను పంపిణి చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ఎనలేని కృషి చేస్తుందన్నారు. కొద్దిరోజుల క్రితం మహిళల అభివృద్దే ధ్యేయంగా 500 నూతన బస్సులను ప్రారంభించడం జరిగిందన్నారు. కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ ఈ పథకాలు మహిళలకు ఎంతో ఆర్థికంగా చేకూరుతుందన్నారు. అదే విధంగా బాల్య వివాహాల నిర్మూళనకు అరికట్టడం జరిగిందన్నారు. 18 సంవత్సరాలు నిండితేనే ఈ సంక్షేమ పథకం వర్తిస్తుందని ఇందు కోసం బాల్య వివాహాలకు దూరమైపోయారని సూచించారు. అభివృద్ధి, సంక్షేమ పథకాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం దశల వారిగా కృషి చేయడం సంతోషించదగ్గ విషయమని పేర్కొన్నారు. మహిళలందరికి అడ్వాన్స్ గా మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల తహసీల్దార్ గౌతమ్కుమార్, ఎంపిడివో సంధ్య, మొయినాబాద్ సీఐ పవన్కుమార్రెడ్డి, పిఏసిఎస్ చైర్మన్లు రాంచంద్రారెడ్డి, ప్రతాప్రెడ్డి, చేవెళ్ల మార్కెట్ కమిటీ చైర్మన్ పెంటయ్య, డిప్యూటీ తహసీల్దార్ వినయ్ సాగర్, నాయకులు షాబాద్ దర్శన్, రవియాదవ్, రాంరెడ్డి, ఈగ రవీందర్రెడ్డి, గడ్డం వెంకట్రెడ్డి, దయాకర్రెడ్డి, జగన్మోహన్రెడ్డి, వివిధ గ్రామాల నాయకులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారా అభివృద్ధి, సంక్షేమ పథకాల మాజీ జెడ్పీటీసీ కాలె శ్రీకాంత్



మొయినాబాద్, 07 (నగర నిజం) : తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారా అభివృద్ధి, సంక్షేమ పథకాలను కొనసాగిస్తూ పెద్ద పీట వేస్తున్నారని మాజీ జెడ్పీటీసీ కాలె శ్రీకాంత్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని బాకారం గ్రామంలో ఎన్ఆర్జీఎస్ నిధులతో సీసీ రోడ్డు పనులను ఆయన పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అభివృద్దే ధ్యేయంగా సంక్షేమ పథకాలు ప్రజలకు అందేలా ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి కృషి చేస్తున్నారన్నారు. గ్రామాల అభివృద్ధితో దేశాభివృద్ధి సాధ్యమని సూచించారు. యువత అభివృద్ధి కోసం సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బాకారం మాజీ ఉపసర్పంచ్ ఎలిగేపల్లి శ్రీనివాస్యాదవ్, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బంది అనిల్ ముదిరాజ్, నాయకులు నక్క మల్లేష్యాదవ్, తొండుపల్లి రాములు, బండి శేఖర్, మహేందర్, భుజంగం, నాగరాజు, మోహన్రెడ్డి, నర్సింహ్మా, శ్రీనివాస్, శేఖర్, సిద్దేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎత్మార్పల్లి గ్రామానికి చెందిన కొందరు నాయకులు వారి రాజకీయ ప్రయోజనాల కోసం ఎస్సీ వాడలో జరుగుతున్న అభివృద్ధిని అడ్డుకుంటున్నారు.



మొయినాబాద్,07(నగరనిజం):మొయినాబాద్ మండల పరిధిలోని ఎత్మార్పల్లి గ్రామంలో ఎస్సీ వాడలో ఎస్సీ సబ్ ప్లాన్ కింద సిసి రోడ్డు నిర్మాణం కోసం నిధులు మంజూరు అయ్యాయి. గ్రామానికి చెందిన కొందరు నాయకులు వారి రాజకీయ ప్రయోజనాల కోసం ఎస్సీ వాడలో జరుగుతున్న అభివృద్ధిని అడ్డుకునే ప్రయత్నంలో భాగంగా రాజకీయాలు చేస్తున్నారు. సీసీ రోడ్డు నిర్మాణం కోసం వర్క్ ఆర్డర్ టిఆర్ఎస్ నాయకులకు ఇస్తున్నారని స్థానిక చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య పై అనవసరంగా ఆరోపణలు చేస్తున్నారు. సీసీ రోడ్డు పనులు చేపట్టడానికి వర్క్ ఆర్డర్ కాంగ్రెస్ నాయకులకే ఇచ్చారు. కాంగ్రెస్ లో ఉన్న కొందరు నాయకులు ఆ వర్క్ తమకు ఇవ్వలేదని కుట్రతోనే ఎస్సీ వాడలో జరుగుతున్న సిసి రోడ్డు పనులను అడ్డుకోవడానికి అనవసరంగా రాజకీయంగా రాద్ధాంతం చేస్తున్నారు. రాజకీయం చేయకుండా ఎస్సీ వార్డులో జరుగుతున్న సిసి రోడ్డు నిర్మాణానికి రాజకీయాలకు అతీతంగా సహకరించాలని దళితవాడ ప్రజలము కోరుతున్నాము.

## రంజాన్ ఉపవాసం సందర్భంగా మొగిలిగిద్ద గ్రామంలో ఇఫ్తార్ విందును ఏర్పాటు చేసిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి



షాద్నగర్ ప్రతినిధి మార్చేడు నగర నిజం ముస్లిం సోదరుల సాంప్రదాయ పండుగలలో అతి ముఖ్యమైన అతి పెద్దదైన పండుగ రంజాన్ పండుగ.రంజాన్ పండుగ సందర్భాన్ని పురస్కరించుకుని ముస్లింలందరూ 30 రోజుల పాటు ఉపవాసాలు పాటిస్తారు. ఉపవాస దీక్షలో ఉన్నవారికి దీక్ష అనంతరము ఇఫ్తార్ విందు ఏర్పాటు చేస్తే ఎంతో కొంత పుణ్యం కలుగుతుందని చాలామంది భావిస్తుంటారు.అలాగే ఈరోజు ఫరూక్ నగర్ మండలంలోని మొగిలిగిద్ద గ్రామంలో ముస్లిం సోదరులకు ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి ఉపవాస దీక్ష అనంతరం ఇఫ్తార్ విందును ఏర్పాటు చేసిన ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి ముస్లిం సోదరులతో కలిసి ఇఫ్తార్ విందులో పాల్గొని ఈరోజటి ఉపవాస దీక్షను ముస్లిం సోదరులతో పూర్తి కావించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి మాట్లాడుతూ ముస్లిం సోదరులు అతి పవిత్రంగా భావించే రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలో వారితోపాటు ఇఫ్తార్ విందులో పాల్గొనడం పుణ్య కార్యమేనని, ఉపవాస దీక్షలో ఉన్నవారికి ఇస్తారు విందు ఇవ్వడం భగవత్ కార్యంలో ఒక చిన్న భాగమేనని, ముస్లిం సోదరులందరూ 30 రోజుల పాటు ఉపవాస దీక్షలు చేసిన అనంతరం రంజాన్ పండుగను శుభప్రదంగా చేసుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మైనారిటీ నాయకులు పర్వేజ్,కొదుర్గు జడ్పి టిసి తనయుడు రామక్రిష్ణ, మొగిల్లిగిద్ద మాజీ ఎంపిటిసి రాదాక్రిష్ణ,గుట్ట రాజు,విలేజ్ ప్రెసిడెంట్ బాల్ రాజ్, అన్వారీ రాజు,మైపాషా, అబ్దుల్ గఫార్, మహబూబ్ ఫషా,అబ్దుల్ రజాక్,కుమార్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎలిమినేటి మాధవరెడ్డి ఆశయ సాధన కోసం ఎల్లప్పుడూ కృషి చేస్తాం

- దేప శ్యాంసుందర్ ముదిరాజ్



చౌటుప్పల్ మార్చ్ 7 (నగర నిజం) : చౌటుప్పల్ మండలం దండు మల్కాపుర్ గ్రామంలో ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మాజీ హోంమంత్రి స్వర్గీయ ఎలిమినేటి మాధవరెడ్డి 25 వర్ధంతి సందర్భంగా మాజీ వార్డు మెంబర్ దేప శ్యాంసుందర్ ముదిరాజ్ ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. శ్యాంసుందర్ మాట్లాడుతూ మాధవన్న ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు.రాష్ట్ర హోం మంత్రిగా,వైద్య ఆరోగ్యశాఖ మంత్రిగా,పంచాయతీరాజ్ శాఖ మంత్రిగా ఈ ప్రాంత అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేశారు.ఈరోజు కి అయన చేసిన అభివృద్ధి పనులు దర్శనమిస్తున్నాయి అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో నెల్కికంటి శంకరయ్య, సత్యబోయిన మల్లేష్,గుండ్ల లింగస్వామి,బుర్ర రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## మాదిగల ఉప వర్గీకరణ అమలు పరచాలనే కార్యాచరణలో షమిం అక్తర్ ఇచ్చిన నివేదికలో ఉన్న లోపాలను సవరించి అన్ని కులాలకు రిజర్వేషన్లు అందేలా చూడాలి.

- మంత్రి వర్గంలో మాదిగలకు రెండు మంత్రి పదవులు ఇవ్వాలి..
- ఎస్సీ వర్గీకరణను 3 గ్రూపులుగా కాకుండా ఎబిసిడి అనే 4 గ్రూపులుగా చెయ్యాలి.



(హావేళ్ళి ఘణపూర్ మండలం// మెదక్ నగర నిజం ప్రతినిధి)మార్చి 07. మెదక్ జిల్లా కేంద్రంలో శుక్రవారం రోజు రాజ్యాంగ రిజర్వేషన్లు సామాజిక సమన్యాయం జరగాల్సిందే ఎమ్మార్పీస్ పోరాట సాధనలో అమరులైన మాదిగల కలలు సహకారవై విధంగా నిర్ణయాలు సాగాలన్నారు.మెదక్ జిల్లా కేంద్రం రాందాస్ చౌరస్తాలో మాదిగల దప్పుల ప్రదర్శన శుక్రవారం జరిగింది.చెట్లపల్లి యాదగిరి మాదిగ,ఎమ్మార్పీఎస్ మెదక్ జిల్లా అధ్యక్షులు,జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ అస్తరగల్ల బాలరాజ్ మాదిగ, సర్గల పరశు రాములు మెదక్ జిల్లా ఉపాధ్యక్షులు చండీ శ్రీనివాస్ కోమ్ము శేఖులు మాదిగ,దండోల సామేలు,కొర్పుల రామస్వామి, చేగుంట మండల నాయకులు మాట్లాడుతూ పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ గారి ఆదేశాల మేరకు దప్పులతో ప్రదర్శన సందర్భంగా హాజరైన నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేసిన వర్గీకరణను స్వాగతిస్తున్నాం కానీ రాష్ట్ర ప్రభుత్వం చేసిన వర్గీకరణలో లోపాలు ఉన్నాయని వాటిని పునసమక్షించి తక్షణమే చట్టబద్ధతకు ముందే సవరించి శాస్త్రీయంగా రిజర్వేషన్లు అన్ని మాదిగ ఉపకులాలకు పంచాలని డిమాండ్ చేస్తున్నాం. ఈ రాష్ట్ర ప్రభుత్వం మళ్ళీ జస్టిస్ షమిం అక్తర్ గారి గడువును నెల రోజులు గత నెలలో పెంచడం జరిగింది. కానీ మాదిగలు ఈ సమయంలో నమ్మలేని స్థితిలో అప్రమత్తంగా ఉండాలని మంద కృష్ణ మాదిగ గారు ఈ నెల 4 నుంచి 10 వరకు కార్యాచరణ ఇవ్వడం జరిగింది. ఈ కార్యాచరణను తుచ తప్పకుండా అమలు చెయ్యాలని పిలుపునివ్వడం జరిగింది. మాదిగ సమాజం కొంత మంది వర్గీకరణ వ్యతిరేక రాజకీయ ద్రోహులను గమనించాల్సిన అవసరం ఉందన్నారు కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం మాదిగలను మోసం మరొకసారి చేసే పనిలో ఉందో లేదో మాదిగ మేధావులు ఉద్యోగ శ్రేయోభిలాషులుతెలుసుకోవాలన్నారు , జస్టిస్ షమిం అక్తర్ గారు మాదిగ, మాదిగ ఉప కులాలకు ఇచ్చిన 9% న్యాయమే అని మాదిగలకు మోసం చేసే కుట్రకు తెరలేపిందని, దీని కోసం కొంత మంది ఎస్సీ రిజర్వేషన్లను ఎత్తేయాలని కోణంలో గత రాజకీయ ద్రోహులను చేరదీసే ప్రయత్నాలు మానుకొని 11% పెంచాలని అన్నారు చిట్టా చివరి మాదిగ ఉపకులాలకు ద్రోహం చేసే ప్రయత్నాలు జరుగుతున్నాయన్నారు ఇది మా ఎస్సీ సామాజిక వర్గానికి జరిగే అన్యాయమే అని అన్నారు మరో ఉద్యమం ద్వారా ప్రతిఘటిస్తామన్నారు మహాత్ముడు పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ గారి మీద అవక్కులు చెవాకులు పేలేలా ఒత్తిడి చేస్తుంది. దీనిని గమనించి మాదిగలు కాంగ్రెస్ ప్రభుత్వం మీద పెట్టుకున్న నమ్మకాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం నిల పెట్టుకోవాలన్నారు మాదిగ ఉపకులాలు అన్ని రంగాల్లో రిజర్వేషన్ల ఉద్యోగాల ఎదుగుదల అడ్డుకునే అసూయ వ్యతిరేకులను రాజకీయ సమాధి కట్టాలని పిలుపునివ్వడం జరిగింది.ఈ ప్రదర్శనలో ఎమ్మార్పీఎస్ జిల్లా మండల నాయకులు పోచయ్య దుర్గయ్య ప్రవీణ్ నర్సింలు చంద్రయ్య దుర్గయ్య పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన బిజెపి నాయకులు



గజ్వేల్ మండలం, మార్చి , 7,(నగర నిజం): రిమ్మనగూడ గ్రామంలో క్యాన్సర్ తో బాధపడుతు మల్కగల్ల శివకుమార్ మరణించడం జరిగింది.ఈ విషయం తెలుసుకున్న బిజెపి కార్యకర్తలు వారి కుటుంబాన్ని పరమర్శించడం జరిగింది . అనంతరం వారి కుటుంబం ఆర్థిక పరిస్థితి బాగాలేనందువలన వారికి ముగ్గురు ఆడపిల్లలు ఉన్నందున వారిని ఓదార్చి బిజెపి రిమ్మనగూడ అధ్యక్షులు గుండారం నవీన్ కుమార్ 5000 రూపాయలు నగదు ఆర్థిక సహాయం చేయడం జరిగింది .ఈ కార్యక్రమంలో పాల్గొన్న భీమ్ కుమార్ ,పంజాల షణ్ముఖ గౌడ్, తలారి సాయి, డోకి అశోక్ శివగల్లా కనకయ్య అనకాపల్లినాగరాజు , బాచిన శివప్రసాద్ ,పాపయ్య గారి శ్యాం కుమారు ,వట్టు స్వామి, తదితరులు పాల్గొన్నారు.

## కె.జి రెడ్డి కళాశాల వారు రైతుల కోసం శీతలీకరణ గదిని సురంగల్ లో ఏర్పాటు

- కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సాయి సత్యనారాయణ రెడ్డి ప్రారంభించారు.



మొయినాబాద్,07(నగర నిజం): గ్రామీణ ప్రాంతాలోల్ని సన్నకారు రైతులు తమ పంట పొలాల్లో పండించుకుంటున్న కూరగాయలకు మద్దతు ధర లభించే వరకు సహజ సిద్ధమైన శీతలీకరణ గదుల ద్వారా భద్రపర్చుకోవచ్చని కేతరెడ్డి ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సి డాక్టర్ సాయిసత్యనారాయణరెడ్డి అన్నారు. మొయినాబాద్ మున్సిపాలిటి పరిధిలోని చిలుకూరు రెవెన్యూలో గల కేజీరెడ్డి ఇంజినీరింగ్ కళాశాల డైరెక్టర్ రోహిత్ కందకట్ల సహకారంతో సెంటర్ ఫర్ ఇన్నోవేషన్ అండ్ సోషల్ ట్రాన్ఫ్ఫర్మేషన్ హెడ్ సంయుక్త లింగం సురంగల్ గ్రామంలో నూతన ఆవిష్కరణలతో పర్యావరణ అనుకూలమైన విద్యుత్ రహిత శీతలీకరణ వ్యవస్థ సహణ భాష్పీభవన శీతలీకరణ మరియు ఐఓటీ ఆధారిత పర్యవేక్షణను ఉపయోగించి ఆకు కూరలు, కాయగూరలను నిలువ చేయడా శీతలీకరణ గదులను శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సన్న కారు రైతులు పండించిన ఆకు, కేరగాయలను క్యారెట్లను భద్రపర్చడానికి శీతలీకరణ గదలను ఉపయోగించుకోవచ్చని చెప్పారు. రైతులకు మద్దతు ధరలేని సమయంలో మార్కెట్కు వెళ్లి విక్రయంచినప్పుడు నష్టపోయే అవకాశం ఉంటుందని అన్నారు. కావున అలాంటి సమయంలో సన్నకారు రైతులు నష్టపోకుండ మద్దతు ధర వచ్చే వరకు విద్యుత్ వినయోగిం లేకుండ సమజ సిద్ధంగా ఏర్పాటు చేసిన శీతలీకరణ గరులను వినియోగించుకోవచ్చని చెప్పారు. ఇలాంటి శీతలీకరణ గతులను మండంలోని అన్ని గ్రామాల్లో విస్తరించడానికి ప్రయత్నిస్తున్నామని చెప్పాడు. శీతలీకరణ గదులను రైతులు ఉపయోగించుకునే విదంగా గ్రామ ప్రజలు సంపూర్ణ సహకారం అందిం కోటారు. గ్రామంలో ఏర్పాటు చేసిన శీతలీకరణ గదులను రైతులు సద్వినియోగం చేసుకుని మద్దతు ధర వచ్చే విదంగా భద్రపర్చుకోవాలని సూచించారు. కార్యక్రమంలో పల్లె సృజన సంస్థ అధ్యక్షుడు బ్రిగేడియర్ గణేశం, తెలంగాణ ఇన్నోవేషన్ సెల్ చీఫ్ ఇన్నోవేషన్ ఆఫీసర్ మెరాజ్ సహీమ్, మాజీ సర్పంచ్ రామచంద్రయ్య, ఉపసర్పంచ్ గడ్డం అంజిరెడ్డి, మాజీ వార్డు సభ్యులు గడ్డం వెంకట్ రెడ్డి, నిర్గులు మహేందర్రెడ్డి, కర్రోళ భబుూస్కర్, కొత్తపల్లి విక్రంరెడ్డి, తె నర్సింహగౌడ్, సీనియర్ నాయకులు ఈగ దమందర్రెడ్డి, శేఖర్, గౌతంరెడ్డి, ఆకోప్రెడ్, శ్రీనివాస్ గౌడ్, రాలరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## డబల్ బెడ్ రూమ్ లబ్ధిదారులకు వెంటనే ఇండ్ల పట్టాలను పంపిణీ చేయాలి

- గజ్వేల్ నియోజకవర్గం బి ఆర్ ఎస్ పార్టీ ఇంచార్జ్ మాజీ ఎఫ్ డి సి చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి




గజ్వేల్ ప్రజ్ఞాపూర్, మార్చి, 7,(నగరనిజం): మున్సిపాలిటీ పరిధిలోని గత కేసీఆర్ ప్రభుత్వంలో లక్కీ డ్రా లో వచ్చిన 1156 మంది లబ్ధిదారులకు వెంటనే పట్టాలను పంపిణీ చేయాలని డిమాండ్ చేస్తూ మరియు మల్లన్న సాగర్ కొండపోచమ్మ సాగర్ బాధితులకు పెండింగ్లో ఉన్న ప్యాకేజీలను ప్లాట్లను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ మరియు ఆర్ అండ్ ఆర్ కాలనీలో తక్షణమే స్మశాన వాటిక లకు మరియు ఖాబ్రస్థాన్ లకు స్థలాలను కేటాయించి పనులను పూర్తి చేయాలని డిమాండ్ చేస్తూ మరియు హైకోర్టు ఆదేశాల మేరకు ఒంటరి మహిళలకు ప్యాకేజీలను ప్లాట్లు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ గజ్వేల్ క్యాంప్ ఆఫీస్ నుండి ర్యాలీగా గజ్వేల్ ఆర్డీవో ఆఫీస్ కి వెళ్లి మల్లన్న సాగర్ ఆరెండర్ కాలనీ బాధితులతో మరియు గజ్వేల్ మున్సిపాలిటీలోని డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారులతో టిఆర్ఎస్ పార్టీ శ్రేణులతో కలిసి గజ్వేల్ ఆర్డిఓ వినతి పత్రాన్ని ఇచ్చిన గజ్వేల్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ వంటేరు ప్రతాప్ రెడ్డి.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

# దావుద్‌గూడలో మంచినీటి కొరత

- వ్యవసాయ బోర్లా వద్దకు వెళ్లి నీటిని తెచ్చుకుంటున్న వైనం
- అధికారులకు చెప్పిన పట్టించుకోవట్లేదంటున్న గ్రామస్తులు





మహేశ్వరం మార్చ్ 07, (నగరనిజం) :మిషన్ భగీరథ నీటి కొరతతో దావూద్ గూడా గ్రామంలో మంచినీటి ఎద్దడి ఏర్పడింది గత వారం పది రోజులుగా మంచినీరు రాకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆ గ్రామ ప్రజలు ఆరోపిస్తున్నారు. వివరాల్లోకి వెళితే రంగారెడ్డి జిల్లా కందుకూరు మండల పరిధిలోని దావూద్ గూడా గ్రామంలో గత వారం పది రోజుల నుండి మిషన్ భగీరథ నీళ్లు రాకపోవడంతో వ్యవసాయ బోర్లా దగ్గరికి వెళ్లి నీటిని తెచ్చుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని వారు ఆరోపిస్తున్నారు. గ్రామపంచాయతీ మోటర్లు సైతం కాలిపోవడంతో మంచినీటి కొరతా తీవ్రంగా ఉందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తపరుస్తున్నారు. ఉన్నతాధికారులకు ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోకపోవడంతో సమస్య తీవ్రమైందని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. సంబంధిత అధికారులు స్పందించి దావుద్ గూడా గ్రామానికి మిషన్ భగీరథ నీరు వచ్చేలా చర్యలు చేపట్టాలని అధికారులను స్థానిక ప్రజలు కోరుతున్నారు.


- మా గ్రామంలో గత 15 రోజుల నుండి మంచినీరు రాక తీవ్ర ఇబ్బంది పడుతున్నాము.



మా గ్రామంలో గత 15 రోజుల నుండి మంచినీరు రాక తీవ్ర ఇబ్బంది పడుతున్నాము. చుట్టుపక్కల వ్యవసాయ పొలాల వద్దకు వెళ్లి మహిళలు మంచినీరు తెచ్చుకోవడానికి అష్ట కష్టాలు పడుతున్నారు. గ్రామ పంచాయతీ మోటార్ల సైతం పనిచేయకపోవడంతో మంచినీటి కోసం తీవ్ర ఇబ్బందిని ఎదుర్కొంటున్నాము. డబ్బులు పెట్టి ట్యాంకర్లతో మంచినీరు కొనుకుంటున్నాము అధికారులకు ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోకపోవడం వల్ల పరిస్థితి తీవ్రమవుతుంది సంబంధిత అధికారులు స్పందించి వెంటనే మిషన్ భగీరథ మంచినీరు వచ్చేలా చర్యలు చేపట్టాలి లేదంటే కందుకూరు ఎంపీడీవో కార్యాలయం ముందు గ్రామస్తులతో కలిసి ధర్నా నిర్వహిస్తాం

**ఆర్ తేజ నాయక్ బిఆర్ఎస్ పార్టీ కందుకూరు**

## ఘనంగా సన్ జోసెఫ్ జ్ఞానజ్యోతి స్కూల్ స్వయం పరిపాలన దినోత్సవం







షాద్నగర్ ప్రతినిధి మార్చి 7 నగర నిజం నందిగామ మండల పరిధిలోని చేగుర్ గ్రామంలో సన్ జోసెఫ్ జ్ఞాన జ్యోతి స్కూల్ ప్రిన్సిపల్ దీప ఆధ్వర్యంలో ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా జరుపుకోవడం జరిగింది . ఇందులో భాగంగా ఈరోజు ఒకరోజు కలెక్టర్గా వ్యవహరించిన ఎం సహస్ర, డీఈవోగా నవ్య శ్రీ, ఎంఈఓ గా కార్తిక, కరెస్పాండెంట్ ప్రిన్సిపాల్ గా భావన, అదేవిధంగా తెలుగు ఉపాధ్యాయురాలుగా మోక్ష శ్రీ హిందీ ఉపాధ్యాయినిగా శాన్వి, మ్యాథ్స్ ఉపాధ్యాయునిగా సాయి ప్రీతి, పూజ ఇంగ్లీష్ ఉపాధ్యాయునిగా ప్రాణస్వతి, ఉపాధ్యాయురాలుగా రాజేశ్వరి చక్కగా బోధించడం జరిగింది అనంతరము విద్యార్థులకు బహుమతుల ప్రధానోత్సవం జరిగింది ఇందులో పాఠశాల కరెస్పాండెంట్ దీప, అదేవిధంగా ఉపాధ్యాయ బృందం ఆల్ బియా, మౌనిక, శ్రావణి, సుజాత, హరియ, అను, జోష్న, హైమావతి, లిడ్జీ, తదితరులు పాల్గొన్నారు.

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

# ఎంనోన్‌పల్లి గ్రామ రైతులను ఆదుకోండి

• సాగునీటి కోసం ఎదురుచూస్తున్న రైతన్నలు



నారాయణపేట,మార్చి 7, ( నగర నిజం )నారాయణపేట జిల్లా ధన్వాడ మండలం యంనాన్ పల్లి గ్రామంలో చాలామంది బోరు కింద వరి నాట్లు వేసుకున్నారు. వర్షాలు ఎక్కువ పడటంతో వాటర్ శాతం పెరిగింది అని చాలామంది రైతులు బోర్లు ఉన్న రైతులు ఐదు ఎకరాలు 10 ఎకరాలు వేసుకున్నారు పక్కనే మా గ్రామంలో చెరువు ఉంది అది నిండడంతో రైతులు సంతోషంగా మా బోర్లు వాటర్ ఫుల్లుగా కొడతాయని నమ్మకంతో వరి పంట వేశారు వరి పంట పొట్ట దశలో ఉంది. చెరువు నీరు తగ్గిపోవడంతో బోర్లు మొత్తం కొల్లాప్స్ అయిపోతున్నాయి. గతంలో యంనాన్ పల్లి మరియు ఎలిగేండ్ల రైతులు ఈ చెరువు నింపితే పుష్కలంగా రెండు పంటలు పండుతాయి పక్కనే కాలువ పోతున్న మాకు నీరు రావడం లేదు రైతులు బాధతో మాజీ ఎమ్మెల్యే ఎస్. రాజేందర్ రెడ్డి గారి దృష్టికి తీసుకు వెళ్లడం జరిగింది. స్పందించి అధికారులతో మాట్లాడి రెండు రోజుల్లోనే కోయిల్ సాగర్ కాల్వ నుండి ఎలిగేండ్ల యంనాన్ పల్లి చెరువు వరకు కిలోమీటర్ పైప్లైన్ పూడ్చడం జరిగింది ఈ చెరువు నిండితే రైతుల పంటలు ఎండిపోవు బోర్లు పుష్కలంగా కుడతాయి ఇప్పుడు ఉన్నటువంటి ఎమ్మెల్యే పర్ణిక రెడ్డి గారికి రెండు గ్రామాల రైతులు విన్నవించడం జరిగింది కోయిల్ సాగర్ వాటర్ విడిపించి మా చెరువుకు వాటర్ నింపినట్లైతే రైతుల పంటలు పండుతాయి చాలామంది రైతుల పంటలు ఎండిపోతున్నాయి పంటలు వేసిన రైతులను దృష్టిలో పెట్టుకుని కోయిల్ సాగర్ వాటర్ ను విడిపించి చెరువును నింపినట్లైతే రైతుల పంటలు పండుతాయి లేకపోతే చాలామంది రైతుల పంటలు ఎండిపోతాయి ఇది రైతుల యొక్క పరిస్థితి. ప్రభుత్వ అధికారులు రైతులను ఆదుకోవాలని ఎం నొని పల్లి గ్రామ రైతు గౌని శ్రీనివాసులు ప్రభుత్వాన్ని కోరారు.

# వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకుని ప్రజలకు ఎలాంటి నీటి ఎద్దడి లేకుండా చూడాలి

• మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పనులు త్వరగా పూర్తి చేయించండి...

• ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి



నగర నిజం తాండూర్ ప్రతినిధి మార్చ్ 7::::వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకుని ప్రజలకు ఎలాంటి నీటి ఎద్దడి లేకుండా చూడాలని ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి అన్నారు.ఈ సందర్భంగా వికారాబాద్ జిల్లా తాండూర్ నియోజకవర్గం బషీరాబాద్ మండల ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఎంపీడీవో, ఎంపీవో, మిషన్ భగీరథ ఇంజనీర్లు మరియు పంచాయతీ కార్యదర్శులతో గ్రామాలలో వేసవి కాలం సంధర్భంగా తాగునీటి సమస్యలపై ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి పాల్గొన్నారు..ఈ సంధర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ...వేసవికాలంలో గ్రామాలలో నీటి ఎద్దడి లేకుండా, సజావుగా నీటి సరఫరా జరిగేలా చూడాలని పైపు లైన్ లీకేజి, బోర్ల మరమ్మతులు ఉంటే వెంటనే పనులు పూర్తి చేయాలని అన్నారు.అలాగే గ్రామ పంచాయతీ కార్యదర్శులు వేసవి కాలంలో ఎక్కువ సమయం గ్రామాల్లో ప్రజలకు అందుబాటులో ఉండాలని అన్నారు. మీయొక్క లాగ్ బుక్ లో ఇష్టం వచ్చినట్లు సంతకాలు చేసి సమస్యలు కొనితెచ్చుకోవద్దని పంచాయతీ కార్యదర్శులకుఈ సందర్భంగా సూచించారు.గ్రామాలలో ప్రజలకు ఇబ్బంది కరమైన తాగునీటి సమస్యలు ఉంటే మీపై అధికారులైన ఏఈలకు చెప్పండి.గ్రామాలలో జరిగే అభివృద్ధి, సంక్షేమంపై మీకు అవగాహన ఉండాలి. మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పనులు త్వరగా పూర్తి చేయాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో జడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి, అజయ్ ప్రసాద్, వెంకట్రాంరెడ్డి, అధికారులు ఎంపీడీవో నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఖాళీ స్థలం పై కర్చీఫ్... ఫేక్ డాక్యుమెంట్లతో విక్రయం

• బండ్లగూడలో ల్యాండ్ గ్రాబర్స్ ఆట కట్టించిన రాజేంద్రనగర్ పోలీసులు

• ఏడుగురు నిందితుల అరెస్ట్

• 1.69 కోట్లు స్వాధీనం,

• మూడు కార్లు, మొబైల్ ఫోన్లు సీజ్

• మీడియాకు వివరాలు వెల్లడించిన రాజేంద్రనగర్ జోన్ డీసీపీ చింతమనేని శ్రీనివాస్





రాజేంద్రనగర్, మార్చి 7(నగరనిజం ప్రతినిధి):రాజేంద్రనగర్ జోన్ పరిధిలో భూముల ధరలకు రెక్కలు రావడంతో ల్యాండ్ మాఫియా బరితెగిస్తోంది. ఖాళీ స్థలం కనిపిస్తే చాలు కర్చీఫ్ వేసి మాయం చేస్తున్నారు. ఈజీ మనీ కి అలవాటు పడ్డ కంత్రీ గాళ్లు....కాదేది అమ్మకానికి అనర్హం అన్న చందంగాతప్పుడు డాక్యుమెంట్లు సృష్టించడం ద్వారా కబ్జా చేసిన ప్లాట్లను అమ్మి సొమ్ము చేసుకుంటున్నారు. తాజాగా రాజేంద్రనగర్ పరిధిలోని బండ్లగూడ వద్ద కోట్లాది రూపాయల విలువచేసే ప్లాట్ ను కబ్జా చేసిన ఓ ముఠా తప్పుడు పత్రాలు సృష్టించి కబ్జా చేసిన ప్లాటును అమ్ముకుని సొమ్ము చేసుకున్నారు. వచ్చిన సొమ్మును తిలాపాపం తలా పిడికెడు అన్న చందంగా వాటాలు వేసుకొని పంచుకున్నారు... పంచుకున్న సొమ్ముతో ఖరీదైన కార్లు కొనుక్కొని ఎంజాయ్ చేశారు...బట్ సీన్ రివర్స్ అయ్యింది.ప్లాటు అసలు యజమాని లబో దిబోమంటూ పోలీసులను ఆశ్రయించడంతో కథ అడ్డం తిరిగింది.బాధితురాలి ఫిర్యాదుతో రంగంలోకి దిగిన రాజేంద్రనగర్ పోలీసులు.... ల్యాండ్ గ్రాబర్స్ ఆట కట్టించి శ్రీకృష్ణ జన్మస్థానానికి తరలించారు.15 మంది నిందితుల్లో ఏడుగురిని అరెస్టు చేసినట్లు రాజేంద్రనగర్ జోన్ డీసీపీ చింతమనేని శ్రీనివాస్ ప్రకటించారు. నిందితుల వద్ద నుండి 1.69 కోట్ల నగదును రికవరీ చేయడం తో పాటు మూడు ఖరీదైన కార్లు, మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నట్లు చింతమనేని శ్రీనివాస్ మీడియా సమావేశంలో వెల్లడించారు. ఈ మేరకు శుక్రవారం నాడు రాజేంద్రనగర్ లోని తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో డీసీపీ చింతమనేని శ్రీనివాస్ కేసు వివరాలు...పూర్వాపరాలను వెల్లడించారు. చింతమనేని శ్రీనివాస్ కథనం ప్రకారం... వినీత చౌదరి అనే మహిళ 2005 లో రాజేంద్రనగర్ పరిధి బండ్లగూడ లోని పద్మశ్రీ హిల్స్ లో ప్లాట్ నెంబర్లు 206,207 లోని 600 గజాల స్థలాన్ని కొనుగోలు చేశారు. అయితే వ్యాపారరీత్యా ఆమె గత కొంతకాలంగా చెన్నైలో నివాసం ఉంటున్నారు. ఈ తరుణంలో పద్మశ్రీ హిల్స్ లో వినీత చౌదరికి చెందిన 600 గజాల ఖాళీ స్థలంపై కన్నేసిన కబ్జారాయుళ్లు దానిపై కర్చీఫ్ వేసేసారు. స్థానికంగా రియల్ ఎస్టేట్ బ్రోకర్లుగా వ్యవహరించే ఇమ్మానియేల్, నాగేష్ మరికొందరితో కలిసి ఖరీదైన ప్లాటు కబ్జాకు





స్కెచ్ వేశారు.ఇంకేముంది వినీత చౌదరి ప్రస్తుతం లండన్ లో ఉంటున్నట్లుగా నమ్మించి నాంపల్లి దివాకర్ వర్మ పేరుతో తప్పుడు జీపీఏ పత్రాలు సృష్టించారు.వాటి ఆధారంగా 600 గజాల ప్లాటును సుభాషిని కొనుగోలు చేసినట్లుగా మూసాపేట సబ్ ఆఫీస్ రిజిస్ట్రార్ కార్యాలయంలో డాక్యుమెంట్ రూపొందించారు.





ఇంకేముంది అంతా తాము అనుకున్నట్లుగా జరుగుతుండడంతో మరో అడుగు ముందుకేసిన ఈ ముఠా తప్పుడు పత్రాలతో కబ్జా చేసిన 600 గజాల స్థలాన్ని ఇటీవల ధ్రువతేరా కన్స్ట్రక్షన్స్ సంస్థ అధిపతులు అయిన శ్రీనివాస్ రెడ్డి, భరత్ రెడ్డి అనే వ్యక్తులకు 4.26 కోట్లకు విక్రయించారు. అనంతరం వచ్చిన సొమ్మును తిలాపాపం తలా పిడికెడు అన్న చందంగా ముఠా లోని సభ్యులు అందరూ వాటాలు వేసి పంచుకున్నారు. వచ్చిన వాటాతో ఖరీదైన కార్లు కొనుగోలు చేసుకుని ఎంజాయ్ చేశారు. అయితే ప్లాటు అసలు ఓనర్ వినీత చౌదరి చెన్నై నుండి హైదరాబాద్ వచ్చి తన ప్లాటు చూసేందుకు వెళ్లగా భూ భాగోతం వెలుగు చూసింది. దీంతో బాధితురాలు రాజేంద్రనగర్ పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేసింది. ఈ నేపథ్యంలో రాజేంద్రనగర్ జోన్ డీసీపీ చింతమనేని శ్రీనివాస్ ఆదేశాల మేరకు రంగంలోకి దిగిన పోలీసులు... లోతుగా దర్యాప్తు చేపట్టి నిందితుల ఆట కట్టించారు. నిందితులు ఫోర్జరీ పత్రాలు సృష్టించి వినీత చౌదరికి చెందిన 600 గజాల ప్లాటును కబ్జా చేయడంతో పాటు ఆ ఫ్లాట్ ను వేరొకరికి విక్రయించినట్లు పోలీసుల విచారణలో తేలింది. ఈ కేసులో ఇమ్మానియేల్, నాంపల్లి దివాకర్ వర్మ, పల్సం సుభాషిని, గుండాడ నగేష్ అలియాస్ నాగేశ్వరరావు, దాగని పుష్ప కుమారి, చంద్రమోహన్, అనిల్, వల్లి, రోహన్, అలెక్స్, శివరాజ్, శ్రేయ తదితరులు నిందితులుగా గుర్తించినట్లు చింతమనేని శ్రీనివాస్ ప్రకటించారు.ఈ నేపథ్యంలో ప్రధాన నిందితుడు సహా ఏడుగురు నిందితులను అరెస్టు చేసినట్లు రాజేంద్రనగర్ డీసీపీ చింతమనేని శ్రీనివాస్ ప్రకటించారు. నిందితుల వద్ద నుండి 1.69 కోట్లను రికవరీ చేయడంతో పాటు ఓ ఫార్చునర్ కారు, ఎక్స్ యువి 7, మారుతి కార్లు, మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నట్లు చింతమనేని తెలిపారు. అదేవిధంగా నిందితులు తయారుచేసిన ఫేక్ డాక్యుమెంట్లను సైతం స్వాధీనం చేసుకున్నట్లు ఆయన వెల్లడించారు. మరోవైపు పరారీలో ఉన్న మిగతా నిందితుల కోసం గాలిస్తున్నట్లు చెప్పారు. నిందితులపై ల్యాండ్ గ్రాబింగ్ చట్టం కింద రౌడీషీట్ నమోదు చేస్తామని డీసీపీ చింతమనేని శ్రీనివాస్ ప్రకటించారు. మీడియా సమావేశంలో రాజేంద్రనగర్ ఏసిపి శ్రీనివాస్, ఇన్స్పెక్టర్ క్యాస్ట్రో తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా నల్ల పోచమ్మ తల్లి బోనాలు

• ప్రజ్ఞాపూర్ ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో





గజ్వేల్ ప్రజ్ఞాపూర్, మార్చి, 7,(నగరనిజం): మున్సిపాలిటీ పరిధిలోని ప్రజ్ఞాపూర్ ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో శ్రీ పెద్దమ్మ, నల్ల పోచమ్మ, త్రిశక్తి ,విగ్రహ ప్రతిష్ట సందర్భంగా ఈరోజు నల్ల పోచమ్మ తల్లికి బోనాలు ఘనంగా నిర్వహించారు. అధిక సంఖ్యలో ముదిరాజ్ మహిళలు బోనాలతో కన్నుల పండుగ నల్ల పోచమ్మ తల్లికి బోనం సమర్పించారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం నాయకులు శ్రీరామ్ కృష్ణ ,కదుల్ల దేవేందర్, కాటు రాజు, ఎల్ల వెంకటేశం, తలారి రాజు,ఎల్ల రమేష్, కాటు కళ్యాణ్, కాటు కుమార్ ,బోయిని రాజు, బోయిని కుమార్, మరియు ముదిరాజ్ సంఘం నాయకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు

# సాగు నీటి సరఫరా పై వ్యవసాయ అధికారులు నిరంతరం పర్యవేక్షించాలి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ .



మెదక్ బ్యూరో /నగర నిజం, 07 మార్చి-2025. సాగునీరు సరఫరాలో ఇబ్బందులు లేకుండా ప్రణాళిక బద్ధంగా చర్యలు తీసుకోవాలి.శుక్రవారం కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా వ్యవసాయ అధికారి వినయ్, తో కలిసి మండల వ్యవసాయ అధికారులు మరియు వ్యాసాయ శాస్త్రవేతలతో సాగునీటి వినియోగంపై జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ సమీక్షించారు. వరి పంటకు అందుతున్న సాగు నీటి వినియోగ పరిస్థితిని, రిజర్వాయర్ల లోని నీటిమట్టాన్ని అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... వేసవి ని దృష్టిలో పెట్టుకొని నీరు వృధా కాకుండా నిరంతరం పర్యవేక్షించాలని తెలిపారు.కాలువలను సందర్శించాలని నీరు వృధా కాకుండా చూడాలన్నారు. నీటి వినియోగాన్ని దృష్టిలో పెట్టుకొని రైతులు పొదుపుగా వినియోగించుకునేలా అవగాహన కలిపించాలన్నారు. అధికారులు సమన్వయంతో పనిచేస్తూ నీటి కొరత రాకుండా చూడాలన్నారు.ఈ సమీక్ష సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి వినయ్ సంబంధిత మండల వ్యవసాయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ బాలికల గురుకుల పాఠశాలలో మెనూ అమలు తీరు బెష్ అని కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు.



మెదక్ బ్యూరో/ నగర నిజం,07 మార్చి- 2025శుక్రవారం జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా మెదక్ జిల్లా కేంద్రంలో స్టేడియం వద్ద గల తెలంగాణ బాలికల గురుకుల కళాశాలలో ప్రీ ఫైనల్ పరీక్ష రాస్తున్న పరీక్షా కేంద్రాన్ని పరిశీలించారు, తదుపరి మెనూ అమలుతీరును పరిశీలించిబాలికలతో మమేకమై , వారితో కలిసి భోజనం చేసి ప్రతిరోజు మెనూ ప్రకారం భోజనం పెడుతున్నారా,విద్యా బోధన,అంశాలను ప్రశ్నలతో పరీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ లక్ష్యసాధన శ్రమించాలి.భయం వీడి.. పట్టుదలతో చదవాలి. ఎస్ ఎస్ సి పరీక్షలు జీవితానికి టర్నింగ్ పాయింట్ అని అన్నారు.పట్టుదలతో చదవి మెరుగైన ఫలితాలు సాధించాలని తల్లిదండ్రులకు, తమ ఊరికి, ఉపాధ్యాయులకు మంచి పేరు తేవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి రాధా కిషన్, ఎంఈఓ నీలకంఠం, గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థలు, నామినేటెడ్ పదవుల్లో అవకాశాలిస్తాం

•• మహిళా కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు గంగుల అంజలియాదవ్

పారిశుధ్య సిబ్బంది స్టాఫ్ నర్స్ లకు ఘన సన్మానం



మెదక్ బ్యూరో/నగర నిజం:స్థానిక సంస్థల ఎన్నికలు నామినేటెడ్ పదవుల్లో మహిళలకు సముచిత అవకాశాలు కల్పిస్తామని మహిళా కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు గంగుల అంజలియాదవ్ స్పష్టం చేశారు. మార్చి 8 అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఆవుసుల భవాని ఆధ్వర్యంలో మెదక్ లోని ద్వారకా గార్డెన్స్ లో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పారిశుధ్య కార్మికులు, స్టాఫ్ నర్స్ లను ఘనంగా సత్కరించారు. అనంతరం అంజలీయాదవ్ మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో మహిళలు ఎక్కడ పోటీ చేసిన వారికి సపోర్ట్ చేస్తామన్నారు.మహిళల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తుందన్నారు.మార్చి 8 న ప్రభుత్వమే అధికారికంగా హైదరాబాద్ లో మహిళా దినోత్సవ వేడుకలు జరుపుతుందన్నారు.మహిళలకు ఫ్రీ బస్సు, ఐదు వందలకే గ్యాస్, ఇందిరమ్మ ఇళ్ళు, ఆరోగ్య శ్రీ, డ్వాక్రా రుణాలు వంట ఎన్నో సంక్షేమ పథకాలను రేవంత్ సర్కార్ ప్రవేశపెడుతుందన్నారు. త్వరలోనే జిల్లాలో మహిళా కాంగ్రెస్ కమిటీలు వేస్తామని తెలిపారు.మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపడుతోందన్నారు.మహిళలు అన్ని రంగాల్లో రానిస్తున్నారని, సోషల్ సర్వీస్ చేయడంలో ముందున్నరన్నారు.తమ ట్యాలెంట్ తో మహిళలు ముందుకుసాగాలన్నారు. ఆడది అంటే మహాశక్తి అని, అమ్మలేనిదే జీవం లేదన్నారు. కష్టపడి పనిచేసిన వారికి కాంగ్రెస్ పార్టీలో మంచి గుర్తింపు ఉంటుందని, మంచి అవకాశాలు వస్తాయన్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు భవాని, మాజీ ఎంపిపి అరుణ మున్సిపల్ కౌన్సిలర్లు బట్టి సులోచన, గోదల జ్యోతి, జిల్లా నాయకులు హరిత నర్సింగ్ రావు,స్వరూప తదితరులు ఉన్నారు.

# జీవితంలో ప్రతి మహిళా అమూల్యమే

• జర్నలిస్ట్ ప్రశాంత్ కుమార్



వికారాబాద్ జిల్లా ప్రతినిధి మార్చి 7 నగరనిజం: జీవితంలో ప్రతి మహిళ అమూల్యమే అని జర్నలిస్టు ప్రశాంత్ కుమార్ అన్నారు. మహిళా దినోత్సవ సందర్భంగా మహిళల గురించి కొన్ని విషయాలు వెల్లడించారు. సృష్టికె అందం మహిళ. చరిత్రకు మొదలు మహిలే. ఎంతటి చరిత్ర సృష్టించిన మగాడైన ఒక స్త్రీకి కొడుకే. ఎంత మంది కొడుకులు ఉన్న కూతురు చూపించే ప్రేమే వేరు. తల్లిగా భార్యగా, కూతురినిగా, ఆమె చూపించే ప్రేమ ముందు ఎంత కష్టమైనా దూదిపింజల ఎగిరిపోతుంది. మహిళా గొప్పతనం ఎంత చెప్పినా తక్కువే. ఆమె ఒక అందమైన కావ్యం లాంటిది. ఆమె కోసం ప్రతి ఏడాది వచ్చే దినోత్సవం అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఈ దినోత్సవాన్ని ప్రపంచమంతా ఈరోజు ఘనంగా నిర్వహించుకుం ఎదుగుదలకు కారణమైన ప్రతి స్త్రీకి జీవితాంతం రుణపడి ఉండాలి. కుటుంబంలో, జీవితంలో, ఉన్న ప్రతి మహిళను గౌరవించడం మన విధి. ప్రతి ఒక్కరి జీవితం నీతోనే ప్రారంభమవుతుంది.స్త్రీనే ఈ ప్రపంచ సృష్టికర్త అలాంటి స్త్రీని గౌరవించాల్సిన బాధ్యత మన అందరిదీ. ప్రతి స్త్రీ తన కలలో సహకారానికి ఆనందానికి అర్హురాలు అలాంటి స్త్రీలు అందరూ ఆనందంగా ఉండాలని కోరుకోవాలి. అమ్మను పూజించు భార్యను ప్రేమించు సోదరిని దీవించు. గర్భంలో సృష్టిని దాస్తుంది గుండెల కొండంత బాధని దాస్తుంది ఇంతకంటే ఏం చెప్పగలం ఒక స్త్రీ గొప్పతనం.మహిళామూర్తులందరికీ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు.

# మహిళల సమానత్వం ఇంటి నుండే ప్రారంభం కావాలి: జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు

- అమ్మాయిల చదివు ఇంటికి వెలుగు.
- మహిళా సాధికారతకు ప్రధాన ఆధారం చదువు.
- సమాజంలో మహిళలకు సమాన అవకాశాల కల్పనకు కృషి.

విద్య, ఉపాధి రాజకీయ రంగాలలో మహిళల భాగస్వామ్యం పెరగాలి.

- మహిళల సమానత్వం అనేది మన ఇంటి నుండే ప్రారంభం కావాలని, ఇంట్లో మగ పిల్లలను, ఆడపిల్లలను సమానంగా చూడాలి :జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు



మెదక్ బ్యూరో/నగర నిజం: సంగారెడ్డి జిల్లా అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా కలెక్టరేట్ ఆడిటోరియంలో జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి ముఖ్యఅతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి సమావేశాన్ని ప్రారంభించారు .అనంతరం సమావేశంలో ఆమె మాట్లాడారు. మహిళల సమానత్వం మన ఇంటి నుండే ప్రారంభం కావాలన్నారు. ఇంట్లో ఆడపిల్లలను, మగ పిల్లలను సమానంగా చూడాలని సమానంగా చదివించాలని సూచించారు. సమాజంలో మహిళలకు సమాన అవకాశాలు కల్పించడం చాలా ముఖ్యమని వారిని అన్ని రంగాలలో పురోగమించేలా చేయడమే ప్రభుత్వ సంకల్పం అన్నారు . మహిళలు అన్ని రంగాలలో పురోగమించడమే అసలైన అభివృద్ధి అన్నారు. సమాజంలో పురుషులతో పాటు మహిళలకు సమాన హక్కులు కలిగి ఉండాలని విద్యా, ఉపాధి ,రాజకీయ రంగాలలో మహిళల భాగస్వామ్యం పెరగాలన్నారు. ప్రభుత్వ, ప్రైవేట్ రంగాలలో మహిళలు కీలక స్థానాలను అధిరోహించాలని సూచించారు.

## చదువే మహిళా సాధికారతకు ప్రధాన ఆధారం:

అమ్మాయిలు చదువు ఆ కుటుంబానికి వెలుగును ఇస్తుందని కలెక్టర్ తెలిపారు. తల్లిదండ్రులు తమ కుమార్తెకు పూర్తి స్వేచ్ఛను ఇస్తూ మంచి విద్యను అందించాలని కలెక్టర్ సూచించారు. కేజీబీవీ , గురుకుల పాఠశాలలో వసతి గృహాలలో చదువుతున్న బాలికల భవిష్యత్తు కోసం ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించేందుకు కృషి చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు.మగ పిల్లలను, ఆడపిల్లలను సమానంగా పెంచాలన్నారు బాల్యం నుంచే ఇంట్లో సమానత్వం పెంపొందించాలన్నారు. మగ పిల్లలకు మహిళలను గౌరవించే విధంగా విలువలు నేర్పాల్సిన అవసరం ఉందన్నారు.

## ఉద్యోగ రంగంలో మహిళల భాగస్వామ్యం పెరగాలి:

ప్రభుత్వ ,ప్రైవేటు రంగాలలో మహిళలు కీలక పాత్ర పోషిస్తున్నప్పటికీ మహిళల సంఖ్య ఇంకా పెరగాల్సిన అవసరం ఉందన్నారు. ఉద్యోగం చేయాలంటే కుటుంబ సభ్యులకు ప్రోత్సాహం చాలా అవసరం అన్నారు. పనిచేస్తున్న ప్రదేశాలలో మహిళలకు సరైన గౌరవం భద్రత కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. మహిళల ఆరోగ్య పరిరక్షణ కోసం ప్రభుత్వం అంగన్వాడి కేంద్రాలలో మహిళలకు పోషకాహారం అందిస్తుంది అన్నారు. గర్భిణీ స్త్రీలు బాలింతలు బాలికలకు సరైన పోషకాహారం అందించాల్సిన అవసరం ఉందన్నారు పోషకాహార లోపం కారణంగా మహిళలు అనేక ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారన్నారు. అలాంటి వారిని గుర్తించి ప్రభుత్వం వారికి సరైన పోషకాహారం అందించేలా అంగన్వాడి కేంద్రాల ద్వారా కృషి చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. మహిళా సాధికారత దిశగా ప్రభుత్వం అనేక రకాల ప్రణాళికలు రూపొందించి అమలు చేస్తున్నదని అన్నారు.మహిళల అభివృద్ధి కోసం ప్రభుత్వాలు అనేక పథకాల అమలు చేస్తున్నట్లు తెలిపారు. మహిళల ఆర్థిక పరిస్థితి మెరుగు కోసం, ఉద్యోగ అవకాశాలు, విద్య, ఆరోగ్యం వంటి అంశాల్లో మహిళలకు ప్రోత్సహించడమే లక్ష్యంగా ప్రభుత్వం పథకాలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. స్వయం సహాయక సంఘాల ద్వారా మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి ప్రభుత్వం కృషి చేస్తున్నట్టు తెలిపారు. ఆరోగ్య సంరక్షణ కోసం జననీ సురక్ష యోజన మహిళా సాధికారత కోసం సమాజంలోని అన్ని వర్గాల ప్రజలు ముందుకు రావాల్సిన అవసరం ఉందన్నారు .మహిళా సాధికారత కోసం సమాజం ,ప్రభుత్వం కలిసి ముందుకు వెళ్లాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ పద్మజారాణి జిల్లా సంక్షేమ శాఖ అధికారిణి లలిత కుమారి, పిడి డిఆర్డిఏ జ్యోతి, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారిణి వసంతకుమారి, వివిధ శాఖల మహిళా ఉద్యోగులు, మహిళా సంఘాలు, విద్యార్థులు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# -ప్లాట్లు కొంటున్నారా తస్మాత్ జాగ్రత్త - రాజేంద్రనగర్ డీసీపీ చింతమనేని శ్రీనివాస్-

- కబ్జారాయుళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలని డీసీపీ హెచ్చరిక
- పూర్తిస్థాయిలో డాక్యుమెంట్లు పరిశీలించాకనే ప్లాట్లు కొనుగోలు చేయాలని సూచన
- భూ కబ్జా రాయుళ్ళ భరతం పడతామని చింతమనేని హెచ్చరిక



రాజేంద్రనగర్, మార్చి 7(నగరనిజం ప్రతినిధి):రాజేంద్రనగర్ జోన్ పరిధిలో ఎవరైనా ప్లాట్లు కొనుగోలు చేయదలచుకున్నవారు పూర్తిస్థాయిలో డాక్యుమెంట్లు పరిశీలించాకనే కొరుగోలు చేయాలని రాజేంద్రనగర్ జోన్ డీసీపీ చింతమనేని శ్రీనివాస్ హెచ్చరించారు. రాజేంద్రనగర్ జోన్ పరిధిలో భూ కబ్జాలకు పాల్పడే వారిపై ఉక్కు పాదం మోపుతామని ఆయన హెచ్చరించారు. శుక్రవారం నాడు రాజేంద్రనగర్ లోని తన కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన డీసీపీ చింతమనేని శ్రీనివాస్ ప్రజలకు పలు సూచనలు చేశారు. ప్రస్తుత తరుణంలో భూముల ధరలు విపరీతంగా పెరిగిన నేపథ్యంలో కబ్జా రాయుళ్లు రెచ్చిపోతున్నారని చెప్పారు. ప్లాట్ల యజమానులు తమ స్థలాలను పరిరక్షించుకోవాలని, ఎప్పటికప్పుడు తమ స్థలాలను పరిశీలించాలని హెచ్చరించారు. మరోవైపు కోట్లాది రూపాయలు వచ్చి ప్లాట్లు కొనుగోలు చేసేవారు ఒకటికి రెండుసార్లు స్థలాలకు సంబంధించిన డాక్యుమెంట్లను పూర్తిస్థాయిలో పరిశీలించాలని, ఒకటికి రెండుసార్లు పరిశీలించాకనే స్థలాలను కొనుగోలు చేయాలని సూచించారు. అమాయకులను బురిడీ కొట్టించడమే లక్ష్యంగా పెట్టుకొని కొందరు భూ కబ్జాదారులు తమ దందా సాగిస్తున్నారని, అలాంటి వారి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని డీసీపీ చింతమనేని శ్రీనివాస్ హెచ్చరించారు. రియల్ ఎస్టేట్ బ్రోకర్లు, మధ్యవర్తులు ఖరీదైన కార్లు, ఖరీదైన దుస్తులు వేసుకుని వ్యాపార లావాదేవీలు సాగిస్తున్నంత మాత్రాన గుడ్డిగా నమ్మి మోసపోవద్దని ఆయన తీవ్రంగా హెచ్చరించారు. కోట్లు పెట్టి ప్లాట్లు కొనేటప్పుడు కాస్త సమయం తీసుకొని ప్లాటు యజమానులు ఎవరు, ఇందుకు సంబంధించిన లింకు డాక్యుమెంట్లు ఏమిటి అన్నది పూర్తిస్థాయిలో పరిశీలించాలని సూచించారు. మరోవైపు చాలామంది తమ ఫ్లాట్లను కొనుగోలు చేసి ఏళ్ల తరబడి ఓపెన్ గా వదిలేస్తున్నారని, దీంతో భూకబ్జాదారులు రెచ్చిపోతున్నారని డీసీపీ చింతమనేని శ్రీనివాస్ పేర్కొన్నారు. భూకబ్జాదారుల మోసాలను దృష్టిలో పెట్టుకొని స్థలాల యజమానులు తమ ప్లాట్లను సంరక్షించుకోవడానికి చర్యలు తీసుకోవాలని డీసీపీ చింతమనేని సూచనలు చేశారు.

## భూకబ్జాదారులపై ఉక్కుపాదం మోపుతాం - చింతమనేని


రాజేంద్రనగర్ పరిధిలో ఎక్కడైనా సరే భూకబ్జాలకు పాల్పడేవారు ఎంతటి వారైనా సరే కఠిన చర్యలు తీసుకుంటామని డీసీపీ చింతమనేని శ్రీనివాస్ హెచ్చరించారు. ఇప్పటికే మైలార్దేవుపల్లి, రాజేంద్రనగర్ ప్రాంతాల్లో భూకబ్జాలకు పాల్పడ్డ వారిని అరెస్టు చేసి జైలుకు తరలించడం జరిగిందన్నారు. భూకబ్జాలకు పాల్పడే వారిపై ల్యాండ్ గ్రాబింగ్ చట్టం కింద కేసులు నమోదు చేసి కఠినంగా శిక్షిస్తామన్నారు. రాజేంద్రనగర్ జోన్ పరిధిలో ఎక్కడైనా ల్యాండ్ కబ్జాలకు సంబంధించి సమస్యలు ఎదురైతే వెంటనే స్థానిక పోలీసులను సంప్రదించి ఫిర్యాదు చేయాలని చింతమనేని శ్రీనివాస్ ప్రజలకు సూచించారు.

# పంచాయతీ కార్యదర్శిని ముసుగేసి చంపుతానని బెదిరించిన నంద్యా నాయక్ తండా తాజా మాజీ సర్పంచ్ శంకర్ నాయక్

- ఎమ్మెల్యేకి మొరపెట్టుకున్న పంచాయతీ కార్యదర్శి దశరథ్...





నగరనిజం తాండూర్ ప్రతినిధి మార్చ్ 7 : తనని ముసుగేసి చంపుతానని బెదిరించి.., నానా దుర్భాషలాడిన నంద్యా నాయక్ తండా తాజా మాజీ సర్పంచ్ శంకర్ నాయక్ పై తగిన చర్యలు తీసుకొని తనకు న్యాయం చేయాలని పంచాయతీ కార్యదర్శి దశరథ్ తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డికి మొర పెట్టుకున్నారు. శుక్రవారం వికారాబాద్ జిల్లా బషీరాబాద్ ఎంపీడీవో కార్యాలయంలో తాగునీటి సమస్యలపై పలు శాఖల అధికారులు , పంచాయతీ కార్యదర్శులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన తన సమస్యను ఎమ్మెల్యేకి వివరించారు. గ్రామంలో సిసి రోడ్డు తీర్మానం విషయంలో తనకే కావాలని ఒక వర్గం, ఇంకో వర్గం మాకే కావాలంటూ ఒత్తిడి చేశారని తెలిపారు.అందరూ వెళ్ళిన తర్వాత అర్ధగంటలో టవల్ ముసుగు వేసి చంపేస్తానని బెదిరించి,నీ అంతు చూస్తా.. అంటూ గ్రామ తాజా మాజీ సర్పంచ్ శంకర్ నాయక్ తనని తీవ్ర భయభ్రాంతులకు గురి చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా ఆయనపై తగిన చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందని పంచాయతీ కార్యదర్శులు డిమాండ్ చేశారు.

# అక్రమ సంబందానికి అడ్డుగా ఉన్నాడని, భర్తను చంపించిన భార్య

- ముగ్గురు నిధితులు రిమాండ్
- మీడియా సమావేశంలో వివరాలు వెల్లడిస్తున్న డి.ఎస్.పి




వనపర్తి జిల్లా: నగర నిజం మార్చి 7 ప్రతినిధి (ఎర్రమన్ను బాలరాజు)పాన్ గల్ గ్రామం లో ఈ నెల 1న అనుమాన స్పద స్థితిలో వ్యక్తి మృతి చెందిన ఘటన కేసును పానుగల్ పోలీసులు చేదించారు. అందుకు సంబంధించిన వివరాలను శుక్రవారం నాడు వనపర్తి సర్కిల్ కార్యాలయంలో వనపర్తి డిఎస్పీ, వెంకటేశ్వర రావు వివరాలు వెల్లడించారు.ఎండి. జాఫర్ ఖాన్ తండ్రి మన్సూర్ ఖాన్, వయస్సు 45 సంవత్సరాలు, కులం: ముస్లిం, ప్రాంతం: వ్యాపారం, పానగల్ గ్రామం మరియు మండలం.పానగల్ గ్రామానికి చెందినా ఎండి పర్వీన్ బేగం భర్త: ఎం.డి రహమతుల్లా, వయసు 26 సం. లు ఇప్పటికి సుమారు 12 సం.. రాల క్రితం కర్నూల్ పట్టణానికి చెందినా ఎండి రహమతుల్లా తండ్రి :అబ్దుల్ మదిని, వయసు 44 ససంవత్సరాలు తో వివాహం అయినది. వారికి ఒక అబ్బాయి, ఇద్దరు ఆడ పిల్లలు సంతానం కలరు. వారికి పెండ్లి అయిన తరువాత రెండు సం.రాలు కర్నూల్ పట్టణంలో ఉన్నారు. వారిద్దరి మధ్య సంసారం విషయం లో గొడవలు రావటంతో, అందాజ పది సంవత్సరాల క్రితమే భార్య భర్తలు మరియు వారి ఇద్దరు పిల్లలతో కలిసి ఆమె తల్లిగారి గ్రామమైన పానగల్ కు వచ్చి సంతబజార్ కు దగ్గరలో కిరాయి ఇంటిలో ఉంటూ జీవనం కొనసాగిస్తున్నారు. ఆమె భర్త పెయింటింగ్ పని మరియు మటన్ కటింగ్ పనిచేస్తు, ఆమె సంతబజార్ నందు ఒక టైలర్ షాప్ లో టైలరింగ్ నేర్చుకొనుచుండగా టైలరింగ్ షాప్ పక్కన వుండే కిరాణం షాపు నడుపుచున్న (ఏ-1) కుమ్మరి రాఘవేంద్ర వయసు 31 సంవత్సరాలుతో పరిచయమై, వారిద్దరి మధ్య అక్రమ సంబందం ఏర్పడింది. పర్వీన్ తన ఇంట్లో ఎవరూ లేని సమయంలో, రాఘవేంద్రను ఇంటికి పిలిచేదని అల చాలా సార్లు వారు శారీరకంగా కలిసివాళ్ళని తెలిపినది. అదే క్రమం లో అందజా ఒక నెల తరువాత పర్వీన్, రాఘవేంద్రలు ఇంటిలో ఉండగా ఆమె భర్త రహమతుల్లా వారిని చూసి పట్టుకొని వారిద్దరిని కొట్టినాడని. అట్టి విషయంలో ఆమె భర్త రహమతుల్ల పానగల్ గ్రామంలో గల పీర్ల చావిడి నందు వారి ఇరువురి కుటుంబ పెద్దల సమక్షంలో పంచాయితీ పెట్టి వారిని మందలించినాడు, వారి అక్రమ సంబంధం మనసులో పెట్టుకొని ఆమె భర్త రహమతుల్లా తరుచూ ఆమెను చిత్రహింసలు పెడుతు, రాఘవేంద్రతో కూడా గొడవ పెట్టుకొనేవాడు. ఆమె భర్త బ్రతికున్నంత కాలం వారికీ ఇబ్బందులు తప్పవని భావించి, ఎలాగైనా సరే రహమతుల్లా ను చంపమని లేదా ఆమెను ఎక్కడికైనా తీసుకెళ్ళమని రాఘవేంద్ర తో చెప్పగా, రాఘవేంద్ర తనకు పరిచయమున్న కురుమూర్తి తో అట్టి విషయం చెప్పి దానికి గాను కురుమూర్తి రాఘవేంద్ర కు ఇవ్వవలసిన డబ్బులు మాఫీ చేస్తానని చెప్పటంతో కురుమూర్తి కూడా అందుకు ఒప్పుకాగా, అందుకు ఆమె కూడా సరే అని ఒప్పుకున్నాది. వారు అనుకున్న పథకం ప్రకారం తేది 01.03.2025 రోజు తెల్లవారుజామున అందాజా 04:00 నాలుగు గంటల సమయంలో రాఘవేంద్ర, కురుమూర్తిని రహమతుల్ల ఇంటికి పంపించి రహమతుల్లాతో గొర్రెను కోసేది ఉంది అని చెప్పి తన వెంట తీసుకొని పానగల్ గ్రామా శివారులో ప్రభుత్వ జూనియర్ కాలేజీ దగ్గర ఉన్న కేల్ ఐ కాలువ దగ్గరకు వెళ్ళగా. అప్పటికే రాఘవేంద్ర తన బైకు పై అక్కడికి వచ్చి వారికీ కనిపించకుండా దాగుకొని వెనకాల వస్తున్న రహమతుల్లాను రాఘవేంద్ర, రహమతుల్లా చేతిలో ఉన్న కత్తిని లాగి విసిరేసి అతనిని కూడా క్రింద పడవేయాగా రహమతుల్లా అరుస్తుండగా రాఘవేంద్ర తన చేతులతో అతని నోరును మూయటానికి ప్రయత్నించగా, రహమతుల్లా రాఘవేంద్ర ఎడమ చేతి చూపుడు వెలిని కొరికినాడు, దాని వాళ్ళ రాఘవేంద్ర గోరు ఊడిపోయి రక్తం కారినది. అప్పుడు రాఘవేంద్ర తన చేతులతో అతన్ని గొంతు పిసుకుతుండగా కురుమూర్తి అతని చేతులు పట్టుకున్నాడు. అప్పుడు రాఘవేంద్ర వెంటనే కురుమూర్తి మెడలో ఉన్న కర్చీపు తీసి రహమతుల్లా గొంతుకు బిగించి ఊపిరాడనియకుండా గట్టిగా పట్టుకున్నాడు. కొద్దిసేపటికి రహమతుల్లా ఉపిరిఆడక చనిపోయాడు. దాంతో ఎవరికి అనుమానం రాకుండా ఉండాలని రహమతుల్లా శవమును మరియు అతని వెంట తెచ్చుకున్న కత్తిని పక్కనే ఉన్న కె ఎల్ ఐ కాల్వలో పడేసి, రహమతుల్లా ను చంపడానికి వాడిన రక్తం అంటిన కర్చీపు అక్కడే ఎక్కడో పడిపోయినది. ఆ చీకటిలో వారికీ దొరకలేదు. రహమతుల్లా కాలువలో పడి చనిపోయాడని అనుకునే విధంగా అతని చెప్పులు టోపీ కూడా తీసి కాలులో పడేసి రాఘవేంద్ర మరియు కురుమూర్తిలు కలిసి మోటార్ సైకిల్ పై వెళ్లిపోయినారు.నిందితుల వివరాలుఏ-1: సూగూరు రాఘవేందర్ తండ్రి బిచిన్న, వయస్సు 31 సంవత్సరాలు, కులం: కుమ్మరి, వ్యాపారం, నివాసం ఇంటి నెంబర్: 8-53, సంతబజార్, పంగల్ గ్రామం మరియు మండలం, వనపర్తి జిల్లా.ఏ-2-ప్యాట కురుమూర్తి తండ్రి, పీ నర్సింహ, వయస్సు: 30, కులం: ఎస్సీ మాదిగ, లేబర్, చిరునామా ఇంటి నెంబర్: 3-1, ఎస్సీ కాలనీ, పానల్ గ్రామం మరియు మండలం, వనపర్తి జిల్లా,ఏ-3-పర్వీన్ బేగం భర్త: రహమతుల్లా, వయస్సు: 27 సంవత్సరాలు, కులం: ముస్లిం, టైలర్, పాన్ గల్ గ్రామం మరియు మండలం, వనపర్తి జిల్లా,నిందితుల నుంచి స్వాధీన పరచుకున్న వస్తువులు,1) నేరస్తలంలో నిందితులు మృతుడిని చంపటానికి ఉపయోగించిన మోటార్ సైకిల్ 2) నిందితుల మూడు మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు.ఈ కేసును ఛేదించడంలో ప్రతిభ చూపిన వనపర్తి సీఐ, కృష్ణ,పానుగల్ ఎస్సై,శ్రీనివాసులు , పోలీసు సిబ్బందిని డిఎస్పీ గారు ప్రత్యేకంగా అబినధించారు.ఈ సమావేశంలో వనపర్తి సీఐ, కృష్ణ, పానుగల్ ఎస్సై, శ్రీనివాసులు, శిక్షణ ఎస్సైలు, హిమబిందు,నరేష్, వేణుగోపాల్ దివ్యా రెడ్డి పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# మహిళలు అన్ని రంగాలలో సాధికారత సాధించాలి

- రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి
- ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు





ఇబ్రహీంపట్నం, మార్చి 7 (నగరనిజం ) : మహిళలు అన్ని రంగాలలో సాధికారత సాధించినప్పుడే నిజమైన మహిళా దినోత్సవం అని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి అన్నారు. శుక్రవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవనంలోని సమావేశ మందిరంలో జిల్లా మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా కలెక్టర్ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మాట్లాడుతూ... మార్పు అనేది ఇంటి నుండే ప్రారంభం కావాలని అన్నారు. విశ్వంలో చాలా గ్రహాలు ఉన్నాయని, భూమి పైన మాత్రమే ప్రాణం ఉన్న జీవులు జీవిస్తున్నాయని, అందులో మానవ జీవితం చాలా ఉత్తమమైందని తెలిపారు. ఆడ,మగా కలిసి ప్రయాణిస్తేనే అర్థం, పరమార్థం, స్త్రీ పురుషులిద్దరూ ఒక బండికి జోడెద్దులుగా ప్రయాణం చేసినప్పుడే సమాజంలో ముందుకు వెళ్ళడం జరుగుతుందన్నారు. కుటుంబానికి మూలం కుటుంబంలో ఉన్న మహిళా అని, కుటుంబంలోని ప్రతి విషయంలో మహిళ సమతుల్యత కలిగి ఉంటుందని అన్నారు. కొన్ని ప్రాంతాల్లో నేటికీ మహిళలను తక్కువగా చూడటం జరుగుచున్నదని, ఇప్పుడిప్పుడే మహిళలకు చదువుపరంగా, ఆర్థికపరమైన విషయాలలో సమానంగా అవకాశాలు కల్పించడం జరుగుతుందని అన్నారు. అబ్బాయిలను అమ్మయిలను సమానంగా పెంచాలని, పిల్లలకు విలువలతో కూడిన విషయాలు నేర్పించాలని అన్నారు. కుటుంబం, కుటుంబంలోని బంధాలు, విలువలు మర్చిపోకుండా ఉన్నప్పుడే సమాజాన్ని కాపాడుకోగలమని అన్నారు. మహిళలు తమ ఆరోగ్యంపై శ్రద్ధ తీసుకోవాలన్నారు. ప్రభుత్వం మహిళలకు అందించే ప్రతిఫలాలను మహిళలు అందిపుచ్చుకునేలా ప్రభుత్వరంగంలో ఉన్న మనందరం కృషి చేయాలన్నారు. జిల్లాలో 1/3 వంతు మహిళా అధికారులు పని చేస్తున్నారని, అందరూ బాగా పని చేస్తూ జిల్లాను ముందుకు తీసుకెళ్లడంలో మహిళా అధికారుల సహకారం ఎంతైన ఉందని తెలిపారు. మహిళలు ఏదైన సాధించగలరని తెలిపారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ప్రతిమా సింగ్, జిల్లా గ్రామీణభివృద్ధి అధికారి శ్రీలత, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.



Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

## ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను త్వరితగతిన పూర్తి చేయాలి

- అధికారులకు జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి ఆదేశాలు



ఇబ్రహీంపట్నం, మార్చి 7 ( నగరనిజం ) : ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి సంబంధిత మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీఓలకు సూచించారు. శుక్రవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవనం నుండి జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి జిల్లాలోని మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీఓలతో ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను పూర్తి చేయుటపై, తాగునీటి ఎద్దడి రాకుండా చేపట్టవలసిన చర్యలపై ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల గ్రౌండింగ్ పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... ఎల్ఆర్ఎస్ లో వచ్చిన దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిశీలించి గడువులోపు పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను పూర్తి చేయుటపై మొదటి ప్రాధాన్యత ఇస్తూ వేగవంతం చేయాలని తెలిపారు. ఎల్ఆర్ఎస్ ను సద్వినియోగం చేసుకునేలా ప్రజలకు అవగాహన కల్పించి ఎల్ఆర్ఎస్ సద్వినియోగం చేసుకునేలా చేయాలని అన్నారు. తాగునీటిపై సమీక్ష నిర్వహిస్తూ వేసవికాలం దృష్ట్యా ప్రజలకు త్రాగునీటి ఇబ్బందులు లేకుండా కార్యచరణ రూపొందించి నిరంతరం నీటిని అందించే విధంగా ప్రణాళిక బద్ధంగా అమలు చేయాలని తెలిపారు. అవసరమైన ప్రాంతాలలో చేపట్టవలసిన మరమ్మత్తులు చేపట్టాలని, తాగునీటి సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు ఏర్పడకుండా ప్రణాళికా ప్రకారం చర్యలు చేపట్టాలని సూచించారు. మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీఓలు ప్రత్యేక శ్రద్ధ వహించి నీటి ఎద్దడి రాకుండా చూడాలని, ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని తెలిపారు. జిల్లాలో మిషన్ భగీరథ గ్రిడ్ ఇంట్రా పనులను మార్చి 15వ తేదీ వరకు గ్రౌండింగ్ చేపట్టి 20వ తేదీ వరకు పనులు పెండింగులో లేకుండా పూర్తి చేయాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తులపై మాట్లాడుతూ... ఇందిరమ్మ ఇండ్లకై చేసుకున్న దరఖాస్తులలో అర్హత ఉన్న దరఖాస్తుల గ్రౌండింగ్ చేయుటలో వేగం పెంచి పూర్తి చేయాలని తెలిపారు. ప్రతి గ్రామంలో అర్హులైన దరఖాస్తులకు మంజూరీ ఇచ్చే విధంగా పని చేయాలన్నారు. త్వరితగతిన గ్రౌండింగ్ పనులు పూర్తి చేసి జిల్లాలో పెండింగ్ లేకుండా మీరంత పనిచేయాలని కలెక్టర్ అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమా సింగ్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి శ్రీలత, జిల్లా పంచాయతీ అధికారి సురేష్ మోహన్, మిషన్ భగీరథ ఈఈ రాజేశ్వర్, మున్సిపల్ కమిషనర్లు, సంబంధిత అధికారులు, మండలాల ఎంపీడీఓలు, తదితరులు పాల్గొన్నారు.

## శంషాబాద్ వద్ద బస్ డిపో నిర్మించండి

- మంత్రి పొన్నం ప్రభాకర్ కు కాంగ్రెస్ నేతలు జెల్లపల్లి నరేందర్, సంజయ్ యాదవ్ వినతి
- మంత్రిని మర్యాదపూర్వకంగా కలుసుకున్న కాంగ్రెస్ నేతలు





రాజేంద్రనగర్, మార్చి 7(నగరనిజం ప్రతినిధి):రంగారెడ్డి జిల్లా లోని శంషాబాద్ వద్ద ఆర్టీసీ బస్సు డిపో నిర్మాణం చేపట్టాలని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కు కాంగ్రెస్ నేతలు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు పీసీసీ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు జెల్లపల్లి నరేందర్, శంషాబాద్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు సంజయ్ యాదవ్ శుక్రవారం నాడు హైదరాబాద్ లోని తన నివాసంలో మంత్రి పొన్నం ప్రభాకర్ ను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. శంషాబాద్ వద్ద ఆర్టీసీ బస్ డిపో లేకపోవడంతో ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారని కాంగ్రెస్ నేతలు నరేందర్, సంజయ్ యాదవ్ మంత్రి పొన్నం ప్రభాకర్ కు వివరించారు. శంషాబాద్ వద్ద అంతర్జాతీయ విమానాశ్రయం ఉన్నప్పటికీ ఆర్టీసీ బస్ డిపో లేకపోవడం పట్ల వారు విచారం వ్యక్తం చేశారు. శంషాబాద్ వద్ద ఆర్టీసీ బస్సు డిపో నిర్మాణం చేపడితే ప్రజలకు సౌకర్యంగా ఉంటుందని నరేందర్, సంజయ్ యాదవ్ మంత్రి దృష్టికి తెచ్చారు. శంషాబాద్ ప్రాంతం హైదరాబాద్ బెంగళూరు జాతీయ రహదారిని ఆనుకొని ఉండడంతో పాటు ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, తమిళనాడు, కేరళ రాష్ట్రాలను కలిపే ప్రధాన మార్గం కావడంతో ఇక్కడ ఆర్టీసీ బస్ డిపోను నిర్మించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. దీనికి స్పందించిన మంత్రి పొన్నం ప్రభాకర్.... శంషాబాద్ వద్ద ఆర్టిసి బస్సు డిపో నిర్మాణం నిర్మాణానికి కృషి చేస్తానని భరోసా ఇచ్చారు.

## శంషాబాద్ వద్ద ఔటర్ ప్రమాదంలో తీగల కృష్ణారెడ్డి మనవడి దుర్మరణం

- పెద్ద గోల్కొండ సమీపంలో ముందుగా వెళుతున్న లారీ ట్రాలీని వెనుక నుండి ఢీకొట్టిన కారు
- అర్ధరాత్రి గచ్చిబౌలి నుండి తుక్కుగూడ వైపు వెళ్తుండగా ప్రమాదం
- తీవ్రంగా గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందిన తీగల కనిష్క్ రెడ్డి












రాజేంద్రనగర్, మార్చి 7(నగరనిజం ప్రతినిధి): రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం లోని పెద్ద గోల్కొండ సమీపంలో ఔటర్ రింగ్ రోడ్డుపై జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి మనవడు దుర్మరణం చెందాడు. మృతుడు తీగల కనిష్క్ రెడ్డిగా పోలీసులు గుర్తించారు. ఈ ఘటనతో తీగల కృష్ణారెడ్డి కుటుంబంలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది.గురువారం అర్ధరాత్రి ఒంటిగంట ప్రాంతంలో గచ్చిబౌలి నుండి శంషాబాద్ మీదుగా తుక్కుగూడ వైపు వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగినట్లు పోలీసులు తెలిపారు.శంషాబాద్ ఎస్సై భాస్కర్ కథనం ప్రకారం ఈ ప్రమాదానికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. గురువారం అర్ధరాత్రి ఒంటిగంట ప్రాంతంలో తీగల కనిష్క్ రెడ్డి (20) ఏపీ09,బీవీ 5859 కారులో గచ్చిబౌలి నుండి ఇంటికి బయలుదేరారు. అయితే శంషాబాద్ సమీపం లోని పెద్ద గోల్కొండ వద్దకు రాగానే కారు అదుపుతప్పి ముందుగా వెళ్తున్న భారీ లారీ ట్రాలీని వెనుక నుండి ఢీ కొట్టింది. కారు ట్రాలీ కిందకు దూసుకెల్లడంతో కారు నడుపుతున్న కనిష్క రెడ్డి తలకు బలమైన గాయం అయ్యింది. కారు వేగంగా లారీ కిందకు దూసుకెల్లడంతో ముందు భాగం పూర్తిగా నుజ్జు నుజ్జు అయింది. సమాచారం అందుకున్న వెంటనే శంషాబాద్ రూరల్ ఎస్సై భాస్కర్ తదితర పోలీసు సిబ్బంది ఘటన స్థలాన్ని సందర్శించి క్షత గాత్రుడిని హైదరాబాద్ లోని మలక్ పేట యశోద ఆసుపత్రికి తరలించారు. అయితే కనిష్క్ రెడ్డి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం సాయంత్రం మృతి చెందినట్లు ఎస్సై భాస్కర్ తెలిపారు. ప్రమాదానికి మితిమీరిన వేగమే కారణంగా తెలుస్తోందని ఆయన పేర్కొన్నారు.ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై భాస్కర్ వెల్లడించారు.

## వ్యవసాయ మార్కెట్ కి మరింత ఆదాయం చేకూరుస్తాం

- వ్యవసాయ మార్కెట్ ను మరింత లాభాల బాటలో ఉంచుతాం
- మార్కెట్ కమిటి ఛైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి వెల్లడి



ఇబ్రహీంపట్నం, మార్చి 7 ( నగరనిజం ) : గడ్డి అన్నారం మార్కెట్ కమిటీకి మరింత ఆదాయాన్ని చేకూరుస్తామని మార్కెట్ కమిటీ ఛైర్మన్ చిలుక మధుసూధన్ రెడ్డి అన్నారు. అబ్దుల్లాపూర్మెట్ మండల పరిధిలోని బాటసింగారం పండ్ల మార్కెట్ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన పాలకవర్గం సమావేశంలో 2025 -26 కి సంబంధించిన బడ్జెట్ కి ఆమోదం, బడ్జెట్ ప్రతిపాదనలను తీర్మానం చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటి ఛైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ... 2025 -26 కి సంబంధించిన సంవత్సరానికి మార్కెట్ పాలకవర్గం హాజరై బడ్జెట్ కి ఆమోదముద్ర వేసి ప్రతిపాదనలను పై అధికారులకు పంపించామని అన్నారు. గడ్డి అన్నారం మార్కెట్ ను మరింత లాభాల బాటలో ఉంచుతామని అన్నారు. రైతును సంతోషంగా ఉంచడమే మా ధ్యేయం అన్నారు. వచ్చే మామిడి సీజన్లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూస్తామని అన్నారు. కనీస సదుపాయాలు కల్పిస్తామని ఇప్పటికే అన్ని విభాగాల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి రైతులకు వర్తకులకు సమన్వయము ఉండేలా చూస్తున్నామని అన్నారు. కోహెడ మార్కెట్ కి సంబంధించి ప్రభుత్వ అనుమతుల కోసం ఎదురు చూస్తున్నామని, ప్రాజెక్ట్ డీపీఆర్ ఇప్పటికే పూర్తి అయ్యిందని అన్నారు. పాలన పరంగా అనుమతులు రాగానే ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వర రావుతో శంకుస్థాపన కార్యక్రమం ఏర్పాటు చేస్తామని అన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ బాస్కర చారి, మార్కెట్ ఉన్నత శ్రేణి కార్యదర్శి శ్రీనివాస్, పాలకవర్గం సభ్యులు బండి మధుసూదన్ రావు, రఘుపతి రెడ్డి, జైపాల్ రెడ్డి, అంజయ్య, లక్ష్మి, నరసింహ, గోవర్ధన్ రెడ్డి, నవరాజ్, గణేశ్ నాయక్, మచ్చేందర్ రెడ్డి, వెంకటేశ్వర్లు గుప్తా, ఇబ్రహీం, మార్కెట్ కమిటీ అధికారులు హర్షరాజ్ కుమార్, పాటు పలువురు పాల్గొన్నారు.

## చిన్నారి బాలుడికిబియస్ఆర్ దంపతుల ఆర్థిక సహాయం అందజేత

- అరుదైన కాలేయ వ్యాధితో బాధపడుతున్న మాస్టర్ వశిష్ఠకి ఆర్థిక సహాయం చేసి మానవత్వం చాటుకున్న బుయ్యని సరళా శ్రీనివాస్ రెడ్డి దంపతులు.



నగర నిజం తాండూర్ ప్రతినిధి మార్చ్ 7:::::వికారాబాద్ జిల్లా తాండూర్ నియోజకవర్గం యాలాల మండలం సంగెం ఖుర్దు గ్రామానికి చెందిన భానుప్రియ శివ కుమార్ దంపతుల 9నెలల బాబు మాస్టర్ వశిష్ట అరుదైన కాలేయ వ్యాధితో (బైలేరియా అట్రేసై) బాధపడుచున్నాడు. ఈ వ్యాధికి చికిత్స కాలేయ మార్పిడే తప్ప వేరే మార్గం లేదు.ఈ చికిత్స నిమిత్తం గాను దాదాపు 22లక్షల ఖర్చు అవుతుంది. ఇట్టి విషయాన్ని తెల్సుకున్న బుయ్యని శ్రీనివాస్ రెడ్డి మానవతా దృక్పధంతో స్పందించి తన వంతు సహాయంగా అక్షరాల 50 వేల రూపాయలు అందించడం జరిగింది.ఈ సందర్భంగాబియస్ఆర్ మాట్లాడుతూ తాండూర్ పెద్దలు, వ్యాపారస్తులు, ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగులు, రాజకీయ నాయకులు, సేవా దృక్పధం ఉన్న నాయకులు, అందరూ తమకు తోచిన సహాయం అందించి 9నెలల పసిబిడ్డ ప్రాణం కాపాడాల్సిందిగా ఆర్బిఓయల్ సంస్థ అధినేత, కాంగ్రెస్ సీనియర్ నాయకులు బుయ్యని శ్రీనివాస్ రెడ్డి, ఆర్బిఓయల్ మేనేజింగ్ డైరెక్టర్ సరళా రెడ్డి విజ్ఞప్తి చేయడం జరగింది.ఈ కార్యక్రమం లో రొంపల్లి సంతోష్ కుమార్, వికాస్ తదితరులు పాల్గొన్నారు.

## తాండూర్ డివిజన్ బీసీ సంఘం ప్రధాన కార్యదర్శిగా యాలటి శ్రీనివాస్ సాగర్

- నియామక పత్రం అందజేసిన
- జాతీయ బిసి సంఘం అధ్యక్షులు ఆర్‌కృష్ణయ్య,
- బీసీ సంఘం జాతీయ కార్యవర్గ సభ్యులు కందుకూరి రాజ్ కుమార్.



నగర నిజం తాండూర్ ప్రతినిధి మార్చ్ 7: వికారాబాద్ జిల్లా తాండూర్ డివిజన్ బీసీ సంఘం ప్రధాన కార్యదర్శిగా ముంబాపూర్ గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ యాలేటి శ్రీనివాస్ ను నియమించడం జరిగింది. హైదరాబాద్ బీసీ భవన్ లో శుక్రవారం రోజు మధ్యాహ్నం జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య,జాతీయ బీసీ సంఘం కార్యవర్గ సభ్యులు కందుకూరి రాజ్ కుమార్ చేతుల మీదగా నియామక పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో ప్రముఖ వ్యాపారవేత్త కోహీర్ రాజు, రాష్ట్ర నాయకులు సయ్యద్ సుకుర్, బీసీ మహిళ అధ్యక్షురాలు మధులత శ్రీనివాస్ చారి, మహిళా తాండూర్ డివిజన్ అధ్యక్షురాలు అనిత, ఉపాధ్యక్షురాలు మంజుల, నరసమ్మ, కార్యదర్శి జగదీశ్వరి, యలాల మండల అధ్యక్షులు లక్ష్మణచారి, యువ నాయకులు శ్రీనివాస్, అరుణ్ రాజ్, విజయ్ కుమార్, ఫయాజ్, రాములు తదితరులు పాల్గొన్నారు.

## ఏవీఎన్ కళాశాలలో ముగిసిన జాతీయ స్థాయి క్రీడా పోటీలు



ఇబ్రహీంపట్నం, మార్చి 7 ( నగరనిజం ) : ఇబ్రహీంపట్నం పరిధిలోని రాందాస్పల్లి సమీపంలోని ఏవీఎన్ ఇంజనీరింగ్ కళాశాలలో రుద్రసంధాన్ 2కే 25 సందర్భంగా నిర్వహించిన జాతీయ స్థాయి సాంకేతిక క్రీడా పోటీలు శుక్రవారం విజయవంతంగా ముగిశాయి. ఈ సందర్భంగా కళాశాల సెక్రెటరీ నవీన్ రెడ్డి మాట్లాడుతూ... ఈ పోటీలలో పాల్గొనడానికి వచ్చిన వివిధ విద్యార్థులు తమ ప్రతిభను ప్రదర్శించడం ఎంతో సంతోషించదగ్గ విషయమన్నారు. విద్యార్థులు విద్యతో పాటు ఆటల పోటీలలో రాణించాలన్నారు. క్రీడలపై ఆసక్తిని పెంపొందించుకోవాలని కోరారు. క్రీడా స్ఫూర్తితో రానించి జాతీయ స్థాయిలో రాణించాలని కోరారు. రానున్న రోజుల్లో విద్యార్థుల కోసం ఇలాంటి మరిన్ని కార్యక్రమాలు నిర్విహిస్తామని తెలిపారు. విద్యార్థులను కేవలం చదువులకు ఒక్కటే కాకుండా అన్ని రంగాల్లోనూ ఎదిగేందుకు ప్రోత్సహిస్తున్నట్లు పేర్కొన్నారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ నాగేశ్వర రెడ్డి మాట్లాడుతూ.. తమ కళాశాలలో ఇలాంటి కార్యక్రమం పెద్ద ఎత్తున నిర్వహించడం చాలా సంతృప్తిని ఇచ్చిందన్నారు. ఈ పోటీలలో వివిధ రాష్ట్రాల సాంకేతిక కళాశాలల నుండి పాల్గొన్న విద్యార్థులు వారి యొక్క ఆవిష్కరణలకు క్రీడా నైపుణ్యాలను చక్కగా ప్రదర్శించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ అబ్దుల్ నబి, ఏఓ సుధీర్ రెడ్డి, కన్వీనర్ డాక్టర్ సురేష్, కో కన్వీనర్లు డాక్టర్ జయరామ్, డాక్టర్ రమేష్ బాబు, కో ఆర్డినేటర్లు డాక్టర్ మధు, డాక్టర్ హరిబాబు, రాజశేఖర్ రెడ్డి, ఫిజికల్ డైరెక్టర్లు, అధ్యాపక బృందం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.